ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కాకినాడ

జిల్లా వార్తలు

మంగళవారం 30 ఏప్రిల్ 2024 | 5



నేను మీ పవర్ స్టార్‌ని : పిఠాపురం రోడ్ షోలో ప్రజలకు నమస్కరిస్తున్న పవన్



కాకినాడలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎంఎం పళ్లంరాజుతో కలిసి రోడ్‌షోలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

జగనన్న ఐదేళ్లూ పడుకున్నాడు..!

- కుంభకర్ణుడైనా ఐదు నెలలే నిద్రపోతాడు
- ఇప్పుడు లేచి జగన్ సిద్ధం అంటున్నాడు..
- దేనికి సిద్ధమో నిలదీయండి
- పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ధ్వజం

కాకినాడ సిటీ/రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29: కుంభకర్ణుడైనా ఐదు నెలలు నిద్రపోతాడు కానీ జగన్ మాత్రం ఐదేళ్ల పాటు పడుకున్నాడని పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాకినాడ, రాజమహేంద్రవరంల్లో షర్మిల రోడ్‌షో నిర్వహించారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాలేదన్నారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి కూడా జగన్ చేయలేదన్నారు. ప్రతి సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ అని అదీ తీసుకురాలేదన్నారు. మద్య పాన నిషేధం చేసి 2024 ఎన్నికలు వెళతానని చెప్పి మాట తప్పాడన్నారు. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని ధ్వజమెత్తారు. ఇది చాలదని కంటెయినర్లలో డ్రగ్స్ కూడా తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత కాలం బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారన్నారు. రాజశేఖర్‌రెడ్డి వారసుడు అని చెప్పి జగన్‌కు మీరంతా ఓట్లు వేశారు.. కానీ జగన్ బీజేపీతో రహస్య ఒప్పందం పెట్టుకున్నాడన్నారు. ప్రత్యేక హోదా, అమరావతి రాజధానిని తాకట్టు పెట్టారన్నారు. జగన్ ఇప్పుడు మళ్లీ సిద్ధం అంటున్నాడు.. దేనికి సిద్ధం అన్నా రూ.8 లక్షల కోట్లు అప్పులకా, బీజేపీతో అక్రమ పొత్తుకా, ప్రత్యేక హోదా, రాజధాని, పోలవరం తాకట్టు పెట్టడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. కాకినాడ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాకారమవుతుందన్నారు. రాజమండ్రి ఎంపీగా గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్, రూరల్ అభ్యర్థిగా బాలేపల్లి మురళీధర్, రంచోడవరం సీపీఐ అభ్యర్థి రామారావును గెలిపించాలని కోరారు. కాకినాడ రోడ్‌షో అచ్చంపేట సెంటర్, సర్పవరం సెంటర్, భానుగుడి సెంటర్, మెయిన్‌రోడ్, జగన్నాథపురం వంతెన మీదుగా ఎంఎస్ఎన్ చారిటీస్ వరకు కొనసాగింది. అనంతరం ప్రత్యేక వాహనంలో దివాన్‌చెరువు నుంచి గామన్ బ్రిడ్జి మీదుగా కాతేరు, మల్లయ్యపేట, సీతంపేట మీదుగా ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానం సెంటర్‌కు చేరుకున్నారు. ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో భారీగా స్వాగతం పలికారు. రోడ్డుషో చేసుకుంటూ ఆర్యాపురం ఫైర్ స్టేషన్, పుష్కరాల రేవు, కోటగుమ్మం వద్దకు చేరుకుని అక్కడ ప్రసంగించారు. అడుగడుగునా ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



జెండాలు వేరు.. ఎజెండా ఒక్కటే..



జనహారతి : పవన్‌కు హారతిస్తున్న మహిళ



అభిమాన దండ : పవన్‌కు గజమాల



అంబేడ్కర్ మార్గదర్శి : పవన్‌కు చిత్రపటం



పవన్‌తో కరచాలనానికి పోటీ



చిన్నా అమ్మకు చెప్పు.. పవన్‌కు ఓటేయమని



జయహో పవన్ : పిఠాపురం నియోజకవర్గాన జనం జేజేలు

ఇదే మన గుర్తు..

పవన్.. పల్లెబాట

ఎండ మండుతున్నా.. పవనుడి రోడ్ షో

- 6 గంటలు 19 గ్రామాలు 41 కి.మీ
- ఊరూరా ఎదురుచూపులు
- అడుగడుగునా నీరాజనం
- జేజేలు పలికి.. జన హారతి
- పూలదండలతో ఘన స్వాగతం

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్/పిఠాపురం రూరల్, ఏప్రిల్ 29: పవన్ పల్లె బాటపట్టారు.. ఓటర్లను కలుసుకునేందుకు మండుటెండలో జనసేనాని ఆరు గంటల పాటు ఏకధాటిగా రోడ్ షో నిర్వహించారు. ఎండ లెక్కచేయకుండా భారీగా తరలివచ్చిన జనసైనికులు, టీడీపీ, బీజేపీ కేడర్ ఆయనను అను సరించారు. 19 గ్రామాల మీదుగా ఆరు గంటల పాటు 41 కిలోమీటర్ల మేర రోడ్‌షో సాగింది. అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఇళ్లపైకి ఎక్కి చేతులూపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పంట పొలాల మీదుగా వస్తున్నప్పుడు రైతులు కాన్వాయ్ వద్దకు వచ్చి పవన్‌కు అభివాదం చేశారు. అందరికీ అభివాదం చేసుకుంటూ ప్రజలు, మహిళలు విసిరిన పూలదండలు స్వీకరిస్తూ, చిన్నారులను ఎత్తుకుని ముద్దాడుతూ, అభిమాని ఇచ్చిన మేకపిల్లను చేతితో పట్టుకుని, రగ్గు కప్పుకుని అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తూ పవన్ ముందుకు సాగారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని తన నివాసం నుంచి సోమవారం ఉదయం 10.20 గంటలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బుర్రా కృష్ణంరాజు, యువనేత గిరీష్‌వర్మలతో కలిసి పవన్ రోడ్ షో ఆరంభమైంది. వన్నెపూడి, కొడవలి సెంటర్ మీదుగా ధర్మవరం సెంటర్ నుంచి వెల్దుర్తి, పి.దొంతమూరు, బి.కొత్తూరు, పి.తిమ్మాపురం, గోకివాడ, జములపల్లి, నరసింగపురం, ఎల్ఎన్‌పురం-కోలంక, విరవాడ, విరవ-మంగితుర్తి, మల్లాం, జల్లూరు, ఎఫ్‌కేపాలెం-కందరాడ గ్రామాల మీదుగా కుమారపురం వరకు సాగింది. చెందుర్తి సెంటర్ వద్ద అభిమాని ఇచ్చిన మేకపిల్లను పవన్ ఎత్తుకుని వారు ఇచ్చిన రగ్గును కప్పుకున్నారు. వన్నెపూడి-కొడవలి సెంటర్ వద్ద జాతీయ రహదారి జనసంద్రమైంది. ధర్మవరం-వెల్దుర్తి రోడ్డులో కోల్డ్‌స్టోరేజీ కార్మికులు, జగనన్న కాలనీకి చెందిన ప్రజలు రోడ్ల మీదకు వచ్చి పవన్‌కు అభివాదం చేశారు. వర్మ స్వగ్రామం పి.దొంతమూరులో అపూర్వరీతిలో స్వాగతం లభించింది. ఇక్కడ బీజేపీ నాయకుడు ఒకరు ప్రచార వాహనం బానెట్ ఎక్కి డ్యాన్స్ చేయగా అతన్ని పవన్ ఆలింగనం చేసుకున్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఒక్కటేనని, రాష్ట్రంలో 175 చోట్ల మూడు పార్టీలు పోటీలో ఉన్నట్టు భావించి పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు అక్కడ పోటీచేసే అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వర్మ అందిస్తున్న సహకారం మరువలేనిదని, ఆయన త్యాగాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని పవన్ తెలిపారు. వర్మను ఎమ్మెల్సీగా చట్టసభల్లోకి పంపే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. ఎల్ఎన్ పురంలో సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కందరాడ-ఎఫ్‌కేపాలెం సెంటర్‌లో జనసేన నేత డాక్టర్ పిల్లా శ్రీధర్, శివశంకర్ ఆధ్వర్యంలో పవన్‌కు భారీ గజమాల వేశారు.సాయంత్రం 4.20 గంటలకు రోడ్‌షో ముగించుకుని చేబ్రోలులోని నివాసానికి వెళ్లారు. అక్కడ నుంచి పవన్ గొల్లప్రోలు హెలిపాడ్‌కు సాయంత్రం 5.10 గంటలకు చేరుకుని పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరు పర్యటనకు బయలుదేరి వెళ్లారు.



గెలిచిన తర్వాత ఇంటింటికీ వస్తా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని వినియోగంలోకి తెచ్చి పిఠాపురం నియోజకవర్గంలో రైతులకు పుష్కలంగా సాగునీరందిస్తామని ప్రకటించారు. ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణ బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. ఎన్నికల్లో విజయం తర్వాత వర్మతో కలిసి ప్రతి గ్రామం, ప్రతి వీధి తిరుగుతానని, సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని చెప్పారు. విజయం మనదే.. అడగకుంటే అమ్మయినా పెట్టదు. అందుకే నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నా... ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు, కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయశ్రీనివాస్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మా గ్రామానికి రావాల్సిందే

పవన్‌కల్యాణ్ తమ గ్రామంలోకి రావాల్సిందేనని విరవ గ్రామస్తులు పట్టుబట్టారు. విరవ గ్రామ ఎంట్రన్స్ వద్ద పవన్ ప్రచార వాహనాన్ని వారు నిలిపివేశారు.తమ గ్రామం మీదుగా వెళ్లాలని డిమాండ్ చేశారు. కనీసం ప్రసంగించాలని పట్టుబట్టారు. దీంతో సుమారు 20 నిమిషాలు పాటు పవన్ ప్రచార వాహనంతో పాటు నిలిచిపోయారు. పశ్చిమగోదావరి జిల్లాలో రెండు సమావేశాల్లో పాల్గొనేందుకు పవన్ వెళ్లాల్సి ఉందని అర్థం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వర్మ కోరారు. ఈలోగా పవన్ ప్రచార వాహనం దిగి కారులో మల్లాం వెళ్లిపోయారు.కొంతసేపటి తర్వాత ప్రచార వాహనం వెళ్లింది. అనంతరం మల్లాం నుంచి రోడ్‌షో కొనసాగించారు.



అభిమాని గుర్తుగా ఇచ్చిన మేకపిల్లను ఎత్తుకున్న పవన్



జేజేలు : పిఠాపురం నియోజకవర్గ రోడ్ షోలో పవన్‌కు జేకొడుతున్న జనం



షర్మిల కోసం వెయిటింగ్ : రాజమహేంద్రవరం కోటగుమ్మం సెంటర్‌లో రాత్రయినా షర్మిల కోసం వేచిచూస్తున్న జనం

ఉమ్మడి 'తూర్పు' బరిలో 321 మంది

6

లోక్‌సభ, అసెంబ్లీల తుది జాబితా

నా హయాంలోనే పెద్దాపురం అభివృద్ధి

పెద్దాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప



ఇంటర్వ్యూ

నా హయాంలోనే పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధి జరిగింది. పెద్దాపురం, సామర్లకోట జంట పట్టణాల అభివృద్ధి నా ధ్యేయం. అందరికీ సమన్యాయం చేసి సమస్యలన్నీ పరిష్కరిస్తాం. కూటమి ఏర్పడ్డాక ప్రచారం మరింత ఊపందుకుంది. అన్నివర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు.. అంటున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ హోంమంత్రి, ఎమ్మెల్యే, పెద్దాపురం కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్పతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ - వివరాలు 7లో

జగన్ వచ్చారు.. జనం పరార్!



ఇక ఉండలేం : జగన్ సభ నుంచి వెళ్లిపోతున్న జనం

- అంబాజీపేట సభకు భారీగా జనసమీకరణ
- జగన్ వచ్చిన వెంటనే వెనుదిరిగిన జనం
- మధ్యాహ్న సమయంలో సభపై ఆగ్రహం

అంబాజీపేట, ఏప్రిల్ 29: జగన్ వచ్చారు.. జనం వెళ్లిపోయారు.. జగన్ వస్తున్నారని నాయకులు పెద్ద ఎత్తున జనాన్ని తీసుకువచ్చారు. అయితే జగన్ వచ్చిన కాసేపటికే జనం నిరుత్సాహంతో వెనుదిరిగారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట సెంటర్‌లో పి.గన్నవరం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం సీఎం జగన్ ప్రచార సభ నిర్వహించారు. సీఎం జగన్ ఐదేళ్లలో సాధించిన అభివృద్ధి కంటే గత టీడీపీ ప్రభుత్వంపైనే ఎక్కువ విమర్శలు చేయడం విసుగుతెప్పించింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో పి.గన్నవరం నియోజకవర్గంలో పర్యటించి ఇచ్చిన హామీలను ఒక్కటీ నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలోనైనా పి.గన్నవరం నియోజకవర్గానికి కొత్త హామీలు కురిపిస్తారమోనని ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైంది. సీఎం జగన్ ఎన్నికల ప్రచారసభ సందర్భంగా అంబాజీపేట జడ్పీ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు మధ్యాహ్నం 1.05 గంటలకు చేరుకున్నారు. అంబాజీపేట జంక్షన్ ఏర్పాటు చేసిన బస్సు వద్దకు చేరుకుని ప్రజలకు అభివాదం చేశారు. అయితే ప్రజలు జగన్‌ను చూసి నిమిషాల వ్యవధిలోనే వెనుదిరిగారు. సభకు వైసీపీ నేతలు భారీగా జనసమీకరణ చేశారు. పి.గన్నవరం నియోజకవర్గంతో పాటు అమలాపురం, కొత్తపేట, అమలాపురం, రాజోలు ప్రాంతాల నుంచి జనాన్ని తరలించారు. సభకు వచ్చిన జనానికి ఆహారం అందించడంలో వైసీపీ నేతలు విఫలమయ్యారు. ఒకపక్క ఎండ... మధ్యాహ్నం ఆకలి సమయం కావడంతో సభకు వచ్చిన జనం భోజనం కోసం అలమటించారు. వేసవితాపం అధికంగా ఉండడంతో తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను ఏర్పాటు చేసినా అవి పూర్తిస్థాయిలో అందలేదు. దీంతో ప్రజలు దాహార్తితో అల్లాడిపోయారు. సభకు వచ్చిన కొంతమంది సొమ్మసిల్లి పోడిపోయారు. సభకు వచ్చిన ఇరుసుమండ ఎంపీటీసీ బుడితి సత్యనారాయణమ్మ సొమ్మసిల్లిపడిపోయింది. దీంతో వైద్య సిబ్బంది సపర్యలు చేశారు. జగన్ సభకు వచ్చే మోటార్‌సైకిలిస్టులకు రూ.150 విలువైన పెట్రోల్ టోకెన్లు అందించారు. ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా మహిళలను సభకు రావాలని పార్టీ నేతలు ఆదేశించారు. ఉపాధి కూలీలను ఆటోల ద్వారా జగన్ సభకు తరలించారు. ఆటోలు, మోటార్‌సైకిళ్లను కిలోమీటర్ల దూరంలో పోలీసులు నిలిపివేయడంతో మహిళలు కాలినడకన సభా స్థలానికి చేరుకున్నారు. సభ సందర్భంగా పోలీసులు కఠినంగా ఆంక్షలు విధించారు. అంబాజీపేట హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు సమీపంలోని కొర్లపాటివారిపాలెం వెళ్లేందుకు మోటార్ సైకిలిస్టులకు అనుమతి ఇవ్వకపోవడంతో స్థానిక యువకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. సభలో మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్‌కుమార్, చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎమ్మెల్యేలు పాముల రాజేశ్వరీదేవి, గొల్లపల్లి సూర్యారావు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షుడు విత్తనాల శేఖర్, దొమ్మేటి సత్యమోహన్, నాయకులు స్టాలిన్‌బాబు, చెల్లుబోయిన శ్రీను, పేరి శ్రీను పాల్గొన్నారు.



అయ్యోపాపం : జగన్ సభ వద్ద దాహార్తి తీర్చకపోవడంతో పాన్‌షాప్ ఎదుట క్యూకట్టిన మహిళలు



ఎండకు అల్లాడిపోయిన జనం : వ్యాన్‌లో తెచ్చి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ఆంధ్రజ్యోతి
మంగళవారం 30 ఏప్రిల్ 2024 6

జన కేతనం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా

అభ్యర్థులు వీరే..

రామచంద్రపురం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కోట శ్రీనివాసరావు	కాంగ్రెస్	హస్తం
2. పిల్లి సూర్యప్రకాష్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3. మాతా రాణి సుబ్రహ్మణ్యం	బీఎస్పీ	ఏనుగు
4. వాసంశెట్టి సుభాష్	టీడీపీ	సైకిల్
5. జుత్తుక వెంకట్రావు	పిరమిడ్ పార్టీ	టెలివిజన్
6. బర్ల శ్రీనివాసయాదవ్	భారత చైతన్య	గన్నా కిసాన్
7. కాటే సుబ్రహ్మణ్యం	స్వతంత్ర	పనసకాయ
8. కొయ్య బంగారుబాబు	స్వతంత్ర	బకెట్
9. చెక్క సుజాత	స్వతంత్ర	బ్యాట్
10. మడికి చంద్రశేఖర్	స్వతంత్ర	బీరువా
11. జైశ్రీసూర్యేంద్రనాథ్ బాబూజీ శ్రీగుత్తుల	స్వతంత్ర	గ్లాస్ టంబ్లర్
12. యర్రంశెట్టి వీరవెంకట సత్యనారాయణ రామరాజు	స్వతంత్ర	వజ్రం
13. లంక ప్రవీణ్‌కుమార్	స్వతంత్ర	గౌను

అమలాపురం (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. అయితాబత్తుల ఆనందరావు	టీడీపీ	సైకిల్
2. అయితాబత్తుల సుభాషిణీ	కాంగ్రెస్	హస్తం
3. పొలమూరి మోహన్‌బాబు	బీఎస్పీ	ఏనుగు
4. పినిపే విశ్వరూప్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
5. అయితాబత్తుల అభిమన్యుడు	జాతీయజనసేన	పెన్‌స్టాండ్
6. అయితాబత్తుల ఆనందబాబు	నవరంగ్ కాంగ్రెస్	బకెట్
7. బొజ్జా ఐశ్వర్య	లిబరేషన్ కాంగ్రెస్	బావి
8. జంగా రాజేంద్రకుమార్	లోక్‌తాంత్రిక్	గ్లాస్ టంబ్లర్
9. దేవరపల్లి రాజీవ్	జైభారత్ నేషనల్	టార్చ్‌లైట్
10. సీహెచ్‌వీ సత్యనారాయణ	స్వతంత్ర	కత్తెర
11. పరమట శ్యామ్‌కుమార్	స్వతంత్ర	విజిల్
12. బీర రామారావు	స్వతంత్ర	అల్మారా
13. వరసాల సత్యనారాయణ	స్వతంత్ర	ఎయిర్ కండిషనర్

ముమ్మిడివరం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. దాట్ల సుబ్బరాజు	టీడీపీ	సైకిల్
2. పాలెపు ధర్మారావు	కాంగ్రెస్	హస్తం
3. పొన్నాడ వెంకటసతీష్‌కుమార్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4. వాకపల్లి భీమారావు	బీఎస్పీ	ఏనుగు
5. దడాల రామకృష్ణ	ఆర్పీఐ	యాపిల్
6. పెమ్మాడి స్వామి	ఫార్వర్డ్‌బ్లాక్	సింహం
7. వనచర్ల బాబ్జి	జైభారత్	టార్చ్‌లైట్
8. మల్లాడి కృష్ణారావు	తెలుగు నవగర్జన	వజ్రం
9. ఆర్.మహాలక్ష్మి	పిరమిడ్	టెలివిజన్
10. అంగాడి రేవతి	స్వతంత్ర	గ్లాస్ టంబ్లర్
11. టేకుమూడి వెంకట్రావు	స్వతంత్ర	పాత్ర
12. దొంగ సత్యరామ్	స్వతంత్ర	తెరచాపతో పడవ
13. చీకురుమెల్లి రవికుమార్	స్వతంత్ర	విజిల్
14. రాయుడు శ్రీరామచంద్రమూర్తి	స్వతంత్ర	గన్నాకిసాన్
15. సత్తిరాజు స్వామి	స్వతంత్ర	కరెంటు స్తంభం

కొవ్వూరు (ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
ముప్పిడి వేంకటేశ్వరావు	తెలుగుదేశం	సైకిల్
అరిగెల అరుణకుమార్	కాంగ్రెస్	హస్తం
తలారి వెంకట్రావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
బొంతా శ్యామ్ రవిప్రకాష్	లిబరేషన్‌కాంగ్రెస్	బావి
ముప్పిడి శేఖరబాబునవరంగ	కాంగ్రెస్	బకెట్
కొయ్య శేఖరబాబు	రాష్ట్రీ ప్రజాకాంగ్రెస్	గాజుగ్లాస్
ఓబా శ్రీకాంత్	స్వతంత్ర	కరెంట్ స్తంభం
ఆరుగోలను కమల	స్వతంత్ర	ప్రెజర్ కుక్కర్

అమలాపురం పార్లమెంట్(ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. జంగా గౌతమ్	కాంగ్రెస్	హస్తం
2. యాళ్ల దొరబాబు	బీఎస్పీ	ఏనుగు
3. రాపాక వరప్రసాదరావు	వైసీపీ	సీలింగ్‌ఫ్యాన్
4. గంటి హరీష్‌మాధుర్	టీడీపీ	సైకిల్
5. కాత్రు నాగబాబు	తెలుగు నవగర్జన	వజ్రం
6. కాప కల్యాణ్	ఆర్పీఐ (ఎ)	పనసకాయ
7. గిడ్డి జ్ఞానప్రకాశరావు	ఆర్పీఐ	యాపిల్
8. పాతూరు రమేష్	పీపుల్స్‌పార్టీ	ఎయిర్ కండిషనర్
9. మాత కృష్ణ	పిరమిడ్ పార్టీ	టెలివిజన్
10. యడ్ల రాజేష్	లిబరేషన్ కాంగ్రెస్	బావి
11. యాలంగి రమేష్	జైభీమ్‌రావుభారత్	కోటు
12. జిల్లెళ్ల రమేష్	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
13. గుదే వెంకటేశ్వర్లు	స్వతంత్ర	కొబ్బరితోట
14. మాకే దేవీప్రసాద్	స్వతంత్ర	విజిల్
15. వడ్డి లలిత్‌కుమార్	స్వతంత్ర	బకెట్

కొత్తపేట నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. రౌతు ఈశ్వరరావు	కాంగ్రెస్	హస్తం
2. కాండ్రు వెంకటేశ్వరరావు	బీఎస్పీ	ఏనుగు
3. చిర్ల జగ్గిరెడ్డి	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4. బండారు సత్యానందరావు	టీడీపీ	సైకిల్
5. అరుణకిరణ్ సత్యాల	జైభారత్	బ్యాటరీ టార్చి
6. దడాల చంద్రరావు	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	బావి
7. బండారు శ్రీనివాసరావు	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	బకెట్
8. బొచ్చా శ్రీనివాసరావు	స్వతంత్ర	గాజు గ్లాసు
9. మెర్ల శాస్త్రులు	స్వతంత్ర	ఆపిల్
10. రాయుడు రాజు	స్వతంత్ర	వజ్రం
11. సలాది వీవీవీ సత్యనారాయణమూర్తి	స్వతంత్ర	లోలకం
12. ఎ.సుధాకర్	స్వతంత్ర	పెన్ డ్రైవ్
13. సుంకర లక్ష్మీ మణికుమారి	స్వతంత్ర	పాత్ర

మండపేట నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కోన సూర్యభాస్కరరరావు	స్వతంత్ర	కరెంటు స్తంభం
2. మార్ని సత్యనారాయణ	స్వతంత్ర	గాజు గ్లాసు
3. నందికోళ్ల రాజు	నవతరం పార్టీ	బకెట్
4. మండపల్లి రవి	స్వతంత్ర	విజిల్
5. వేగుళ్ల జోగేశ్వరరావు	టీడీపీ	సైకిల్
6. సాదే డేవిడ్‌రాజు	ఆర్‌పీఐ	ఓడ
7. కామన ప్రభాకరరావు	కాంగ్రెస్	హస్తం
8. తోట త్రిమూర్తులు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
9. రాయడు శ్రీనివాసు	స్వతంత్ర	ఉంగరం
10. నల్లా చిన్నారావు	లిబరేషన్ కాంగ్రెస్	బావి
11. గుర్రపు కొత్తియ్య	బీఎస్పీ	ఏనుగు
12. కోనా వీర వెంకట సత్యనారాయణ	స్వతంత్ర	బెండకాయ
13. కోనా శ్రీకృష్ణ	స్వతంత	ఏడు రేకలతో కలం పాళీ

గోపాలపురం (ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
మద్దిపాటి వెంకట్రాజు	తెలుగుదేశం	సైకిల్
తానేటి వనిత	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
సోడదాసి మార్టిన్ లూథర్	కాంగ్రెస్	హస్తం
సిర్రా భారతరావు	బీఎస్పీ	ఏనుగు
పెనుమాక వెంకటరత్నం	జాతీయజనసేన	పెన్‌స్టాండ
బాతుల వేణు	ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
ములగాల శ్రీనివాసరావు,	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చి
దొడ్డిగర్ల నాగార్జున	స్వతంత్ర	టీవీ రిమోట్
ముక్కవల్లి వెంకటరమణ	స్వతంత్ర	రంపం
రాపాక హరీష్‌కుమార్	స్వతంత్ర	గౌను

రాజోలు (ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. గొల్లపల్లి సూర్యారావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2. దేవ వరప్రసాద్	జనసేన	గాజు గ్లాసు
3. పులపకూర లిలినిఆశారాణి	బీఎస్పీ	ఏనుగు
4. సరెళ్ల ప్రసన్నకుమార్	కాంగ్రెస్	హస్తం
5. యార్లగడ్డ కృష్ణ	పిరమిడ్	టెలివిజన్
6. మానుకొండ వెంకటప్రసాద్	జాతీయజనసేన	పెన్ స్టాండ్
7. కొండేటి ప్రభాకర్‌రెడ్డి	స్వతంత్ర	బ్యాట్
8. పోతుమూడి అలివేలు మంగతాయారు	స్వతంత్ర	సీసీ టీవీ కెమెరా
9. బొడ్డపల్లి నాగేశ్వరరావు	స్వతంత్ర	కొబ్బరితోట
10. మత్తి జయప్రకాష్	స్వతంత్ర	బకెట్

పి.గన్నవరం (ఎస్సీ) నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కొల్లాబత్తుల సత్యనారాయణ(సత్యం)	బీఎస్పీ	ఏనుగు
2. కొండేటి చిట్టిబాబు	కాంగ్రెస్	హస్తం
3. విప్పర్తి వేణుగోపాలరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4. ఖండవల్లి సురేంద్ర	పిరమిడ్	పిల్లనగ్రోవి
5. గిడ్డి సత్యనారాయణ	జనసేన	గాజు గ్లాసు
6. దుక్కిపాటి విజయచంద్ర	జైభీమ్‌రావు భారత్	కోటు
7. నక్కా శేఖర్	లిబరేషన్ కాంగ్రెస్	బావి
8. కోట బాలకృష్ణ	జై భారత్ నేషనల్	బ్యాటరీ లైట్
9. గిడ్డి సత్యనారాయణ	నవరంగ్ కాంగ్రెస్	బకెట్
10. గిడ్డి సత్యనారాయణ	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
11. కొల్లాబత్తుల ఆనందరావు	స్వతంత్ర	కుండ
12. గన్నవరపు చంద్ర ఆనంద్	స్వతంత్ర	కత్తెర
13. నాగాబత్తుల హేమంత్‌కుమార్	స్వతంత్ర	విద్యుత్ స్తంభం
14. మాకే దేవీప్రసాద్	స్వతంత్ర	ఈల

రాజమండ్రి రూరల్ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.గోరంట్ల బుచ్చయ్యచౌదరి	తెలుగుదేశం	సైకిల్
2.చెల్లుబోయిన వేణు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బాలేపల్లి మురళీధర్	కాంగ్రెస్	హస్తం
4.కొండపల్లి సూరిబాబు	బీఎస్పీ	ఏనుగు
5.దుగ్గిరాల శ్రీదేవి	బీసీవై	గన్నాకిసాన్
6.మన్నవ రఘురామ్	భారత్ నేషనల్	బ్యాటరీ టార్చి
7.చింతలపాటి పవన్‌కుమార్	స్వతంత్ర అభ్యర్థి	వజ్రం

కాకినాడ రూరల్ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.పంతం వెంకటేశ్వరరావు(నానాజీ)	జనసేన	గాజుగ్లాసు
2.కురసాల కన్నబాబు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.దడాల బాబ్జి	జైభీమ్‌రావ్ భారత్ పార్టీ	-
4.కర్రి గోపాలకృష్ణ	ఇండిపెండెంట్	-
5.కొరమాటి మహర్షి	తెలుగు నవ గర్జన పార్టీ	-
6.అన్యం విశ్వేశరరావు	ఇండిపెండెంట్	-
7.మడిపల్లి రాజు	ఇండిపెండెంట్	-
8.మేలం వీరాస్వామి	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	-
9.పలివెల స్వరూప్	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	-
10.అన్నవరం పితాని	ఇండిపెండెంట్	-
11.పట్నాల వెంకటేశ్వరరావు	జాతీయ జనసేన పార్టీ	-
12.పిల్లి సత్యలక్ష్మి	ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌పార్టీ	-
13.సాధనాల రాజు	బీఎస్పీ	ఏనుగు
14.సూర్యనారాయణమూర్తి చాగంటి	ఇండిపెండెంట్	-
15.వీరభద్రరావు వెలుగుబంట్ల	ఇండిపెండెంట్	-

పెద్దాపురం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.నిమ్మకాయల చినరాజప్ప	టీడీపీ	సైకిల్
2.దవులూరి దొరబాబు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.తుమ్మల దొరబాబు	కాంగ్రెస్	హస్తం
4.పెయ్యల అరుణ్‌కుమార్	బీఎస్పీ	ఏనుగు
5.బుంగా సత్యనారాయణ	జైభీమ్‌రామ్‌భారత్‌పార్టీ	కోటు
6.కేశవరపు రామ్మోహనరావు	ఇండియాప్రజాబంధుపార్టీ	బాకా
7.మోటుపల్లి శివకుమార్	స్వతంత్ర అభ్యర్థి	ఓడ
8.దువ్వాడ కన్నయ్య	స్వతంత్ర అభ్యర్థి	గాజు గ్లాసు
9.గంగవరపు లావణ్య	స్వతంత్ర అభ్యర్థి	విజిల్
10.రాయుడు మోజెస్‌బాబు	స్వతంత్ర అభ్యర్థి	కరెంటుస్తంభం

పిఠాపురం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కొణిదెల పవన్‌కళ్యాణ్	జనసేన	గాజుగ్లాసు
2.వంగా గీతా విశ్వనాథ్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బుల్లిరాజు ప్రత్తిపాటి	బీఎస్పీ	ఏనుగు
4.మాదేపల్లి సత్యానందరావు	కాంగ్రెస్	హస్తం
5.జగ్గారపు మల్లికార్జున	జైభీమ్‌రావుభారత్‌పార్టీ	-
6.తమన్నాసింహాద్రి	భారత చైతన్యయువజనపార్టీ	గన్నీబ్యాగ్
7.పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు	తెలుగుజనతాపార్టీ	-
8.మద్దూరు వీరబాబు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	-
9.ఈటి జగదీష్	ఇండిపెండెంట్	-
10.ఏడిద భాస్కరరావు	ఇండిపెండెంట్	-
11.గౌరీ మని బొలిశెట్టి	ఇండిపెండెంట్	-
12.నాగం సూరిబాబు	ఇండిపెండెంట్	-
13.సాయి సూర్య నిఖిల్ వేగిశెట్టి	ఇండిపెండెంట్	-

కాకినాడ సిటీ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు)	టీడీపీ	సైకిల్
2.ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.చక్కా సూకరాజు	కాంగ్రెస్	హస్తం
4.కంభం రాజుబాబు	బీఎస్పీ	ఏనుగు
5.కాత్రు నాగబాబు	తెలుగు నవగర్జన పార్టీ	-
6.చక్రవర్తి గింజాల	జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ	-
7.మునగాల సాయిగోపి	తెలుగు జనతాపార్టీ	గాజుగ్లాసు
8.లీలా సూర్యకిరణ్ యనమండ్ర	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	-
9.ఎం.వెంకటేశ్వరరావు(బండబాబు)	నవరంగ్ కాంగ్రెస్	-
10.వి.వెంకటేశ్వరరావు(కొండబాబు)	జాతీయ జనసేన	-
11.కసింకోట చంద్రశేఖర్	స్వతంత్ర్య అభ్యర్థి	-
12.ఎం.ప్రభాకరరావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
13.బి.భైరవస్వామి	స్వతంత్ర్య అభ్యర్థి	-
14.టి.శ్రీనివాసరావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
15.సతీష్‌కుమార్	స్వతంత్ర్య అభ్యర్థి	-

రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.దగ్గుబాటి పురందేశ్వరి	బీజేపీ	కమలం
2.డాక్టర్ గూడూరి శ్రీనివాస్	వైసీపీ	సీలింగ్‌ఫ్యాన్
3.గిడుగు రుద్రరాజు	కాంగ్రెస్	హస్తం
4.పరమట గణేశ్వరరావు	బీఎస్పీ	ఏనుగు
5.బత్తుల బలరామకృష్ణ	నవరంగ కాంగ్రెస్ పార్టీ	బక్కెట్
6.మేడా శ్రీనివాసరావు	రాష్ట్రీ ప్రజాకాంగ్రెస్ పార్టీ	గాజుగ్లాసు
7.శింగులూరి మోహనరావు	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
8.జల్లి బాలనవీన	స్వతంత్ర	టెలిఫోన్
9.బొమ్మనబోయిన వీఎస్ఆర్‌మూర్తి	స్వతంత్ర	బ్యాట్స్‌మెన్
10.కురువెళ్ల భానుచందర్	స్వతంత్ర	క్యాలీఫ్లవర్
11.డాక్టర్ మెడిసి రత్నారావు	స్వతంత్ర	గరాట
12.సోళోపంతుల రాఘవేంద్రరావు	స్వతంత్ర	సీసీ కెమెరా

కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కాండ్రేగుల నరసింహం	బీఎస్పీ	ఏనుగు
2.చలమలశెట్టి సునీల్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.ఎంఎం పల్లంరాజు	కాంగ్రెస్	హస్తం
4.డాక్టర్ అనూషయాదవ్	బీసీవై	గన్నా కిసాన్
5.ఉదయ్	నవరంగ్‌కాంగ్రెస్	బక్కెట్
6.ఏడిద వర్రప్రసాద్ కుమార్	ఆర్‌పీఐ	ఓడ
7.ఏనుగుపల్లి కృష్ణ	జైభీమ్‌రావ్‌భారతపార్టీ	కోటు
8.తంగెళ్ల శ్రీనివాసు	జాతీయజనసేనపార్టీ	పెన్‌స్టాండ్
9.తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్(టీటైం ఉదయ్)	జనసేనపార్టీ	గ్లాస్ టంబ్లర్
10.బుగత బంగార్రావు	భారతకమ్యూనిస్ట్‌పార్టీ (మార్క్సిస్ట్-లెనినిస్ట్(లిబరేషన్)	మూడునక్షత్రాలు
11.నీలకంఠం దోనం	స్వతంత్ర	ఉంగరం
12.పసుపులేటిఎస్‌వీఎస్‌భూషణం	స్వతంత్ర	అగ్గిపెట్టె
13.బొడ్డేటి అప్పారావు	స్వతంత్ర	వజ్రం
14.భవాని శంకర్ ప్రసాద్ మెర్ల	స్వతంత్ర	ప్రెజర్ కుక్కర్
15.సుధా వీరగణేశ్	స్వతంత్ర	సీసీటీవీ కెమెరా

రాజానగరం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.బత్తుల బలరామకృష్ణ	జనసేన	గాజుగ్లాస్
2.జక్కంపూడి రాజా	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.ముంద్రు వెంకట శ్రీనివాస్	కాంగ్రెస్	హస్తం
4.ఎల్లమిల్లి రవికుమార్	బీఎస్పీ	ఏనుగు
5.కొత్తపల్లి భాస్కరరామం	రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్	గ్యాస్ సిలెండర్
6.బతుల బలరామకృష్ణ	జాతీయ జనసేన పార్టీ	పెన్‌స్టాండ్
7.బత్తుల బలరామకృష్ణ	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	బక్కెట్
8.మద్దా వెంకట్రావు	ఇండియన్ ప్రజాబంధ్‌పార్టీ	బాకా
9.పి.సత్యనారాయణ	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
10.బర్రె ఆనందకుమార్	స్వతంత్ర అభ్యర్థి	బీరువా
11.కుసుమే గాంధీ	స్వతంత్ర అభ్యర్థి	స్టూల్
12.బత్తుల వెంకటలక్ష్మి	స్వతంత్ర అభ్యర్థి	రూమ్ కూలర్

రాజమండ్రి సిటీ నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.ఆదిరెడ్డి శ్రీనివాస్	టీడీపీ	సైకిల్
2.మార్గాని భరత్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బోడా వెంకట్	కాంగ్రెస్	హస్తం
4.పరమట సురేఖ	బీఎస్పీ	ఏనుగు
5.బహదూర్‌షా కృష్ణచైతన్య	జైభారత్‌నేషనల్	బ్యాటరీ టార్చ్
6.మేడా శ్రీనివాస్	రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్	గాజుగ్లాసు
7.యనమదల మోహనబాబు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	టెలివిజన్
8.వేమన గణేష్	జనవాహిని	ఉంగరం
9.వంగూరి విజయసత్య	లిబరేషన్ కాంగ్రెస్	బావి
10.బేతాల వెంకటేశ్వరావు	స్వతంత్ర అభ్యర్థి	విజిల్

అనపర్తి నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.నల్లమిల్లి రామకృష్ణారెడ్డి	బీజేపీ	కమలం
2.డాక్టర్ సత్తిసూర్యనారాయణరెడ్డి	వైసీపీ	సీలింగ్‌ఫ్యాన్
3.ఎల్లా శ్రీనివాసరావు	కాంగ్రెస్	హస్తం
4.కొల్లం శ్రీను	బీఎస్పీ	ఏనుగు
5.కొవ్వూరి శివానందరెడ్డి	అఖిలభారతీయజనసంఘ్	సితార
6.లింగం గంగాధర్	జైభీమ్‌రావు భారత్ పార్టీ	కోటు
7.షేక్ సర్దార్ హుస్సేన్	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	బావి
8.చెల్లే శ్రీను	స్వతంత్ర అభ్యర్థి	కుండ
9.పులగం సూర్రెడ్డి	స్వతంత్ర అభ్యర్థి	గ్యాస్ సిలెండర్

జగ్గంపేట నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రూ)	టీడీపీ	సైకిల్
2.తోట వెంకటాచలం	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.మరోతి శివగణేష్	కాంగ్రెస్	హస్తం
4.జుత్తుక నాగేశ్వరరావు	బీఎస్పీ	ఏనుగు
5.సాదే నరేంద్రబాబు	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	-
6.కొత్తపల్లి సూరిబాబు	ఆర్‌పీఐ	-
7.చిట్టూరి నాగలక్ష్మి	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	-
8.వల్లూరి సత్యానందం	జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ	-
9.పాటంశెట్టి సూర్యచంద్ర	స్వతంత్ర్య అభ్యర్థి	గాజుగ్లాసు
10.బాలిరెడ్డి సాల్మన్‌రాజు	స్వతంత్ర్య అభ్యర్థి	-
11.డాక్టర్ సంకుమల్ల అప్పారావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
12.బొడ్డేటి అప్పారావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
13.దొమ్మేటి కుసలన్న	స్వతంత్ర్య అభ్యర్థి	-
14.కాల్దారి రాణి	స్వతంత్ర్య అభ్యర్థి	-

తుని నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.యనమల దివ్య	టీడీపీ	సైకిల్
2.దాడిశెట్టి రాజా	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.గేలం శ్రీనివాసరావు	కాంగ్రెస్	హస్తం
4.కర్రి నూకరాజు	బీఎస్పీ	ఏనుగు
5.యాదాల రామకృష్ణ	రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా	-
6.శివ వాడబోయిన	భారతీయ కమ్యునిస్టు పార్టీ	-
7.సతీష్ దత్తురి	దళిత బహుజన పార్టీ	-
8.ఆదివెంకటకట సత్యనారాయణ	స్వతంత్ర్య అభ్యర్థి	-
9.వేగి కోనరామకృష్ణ	స్వతంత్ర్య అభ్యర్థి	-
10.తమరాన అప్పారావు	స్వతంత్ర్య అభ్యర్థి	-
11.బోడపాటి శ్రీనివాసరావు	స్వతంత్ర్య అభ్యర్థి	-

నిడదవోలు నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్	జనసేన	గాజుగ్లాస్
గెడ్డం శ్రీనివాసరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
పెద్దిరెడ్డి సుబ్బారావు	కాంగ్రెస్	హస్తం
గుమ్మాపు చిత్రసేను	బిఎస్‌పి	ఏనుగు
కస్తూరి సత్యప్రసాద్	ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్	సింహం
ముక్కామల అన్నవరప్రసాద్	భారతీయపిరమిడ్‌పార్టీ	టెలివిజన్
పూలమాల వీరభద్రం	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చి
కంచర్ల దుర్గేష్	నవరంగ కాంగ్రెస్ పార్టీ	బక్కెట్
కొట్నాడ దుర్గా ప్రసాద్	జాతీయ జనసేనపార్టీ	పెన్‌స్టాండ్
అరిగెల సత్యవరప్రసాద్	స్వతంత్ర	పండ్లబుట్ట
గిడ్డా శ్రీనివాసనాయుడు,	స్వతంత్ర	కరెంట్ స్తంభం
గిడ్డా వెంకటేశ్వరనాయుడు	స్వతంత్ర	హాకీ అండ్ బాల్

ఉమ్మడి 'తూర్పు' బరిలో 321 మంది

తూర్పుగోదావరి జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీలకు కలిపి 95 మంది..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీలకు కలిపి 106 మంది

కాకినాడ జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీలకు కలిపి 108 మంది

రంపచోడవరం అసెంబ్లీకి 12మంది అభ్యర్థులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

నామినేషన్ల ఉపసంహరణ గడవు ముగియడంతో సార్వత్రిక ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులను రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. రాజమహేంద్రవరం లోక్‌సభ స్థానానికి 12 మంది, ఏడు అసెంబ్లీ స్థానాల్లో 83 మంది పోటీలో ఉన్నట్టు తూర్పు గోదావరి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత సోమవారం ప్రకటించారు. జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీ స్థానాలకు మొత్తం 133 నామినేషన్లు దాఖలు కాగా పరిశీలన సమయంలో 44 తిరస్కరించి 89 ఆమోదించిన సంగతి తెలిసిందే. రాజమహేంద్రవరం లోక్‌సభ స్థానానికి 12 మంది నామినేషన్లు వేయగా ఎవరూ ఉపసంహరించుకోలేదు. రాజానగరం అసెంబ్లీ స్థానానికి 14 మంది అభ్యర్థులకుగాను ఇద్దరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. రాజమహేంద్రవరం రూరల్‌లో ఏడుగురు పోటీలో నిలిచారు. నిడదవోలులో 13మందికిగాను ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషను ఉపసంహరించుకున్నారు. కొవ్వూరులో 12 మందికి బీఎస్పీ అభ్యర్థి నామినేషన్ విత్‌డ్రా చేసుకున్నాడు. గోపాలపురం అసెంబ్లీకి 11 మంది నామినేషన్లకు గాను ఒక స్వతంత్ర అభ్యర్థి ఉపసంహరించుకున్నాడు. అనపర్తి బరిలో 9 మంది నిలిచారు. రాజమహేంద్రవరం సిటీలో 11మంది అభ్యర్థులకుగాను ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో పది మంది బరిలో నిలిచారు. కాగా రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో బరిలో 12మంది అభ్యర్థులు పోటీకి నిలిచారు.

కోనసీమ జిల్లాలో...

అమలాపురం లోక్‌సభ స్థానానికి 15 మంది

ఏడు అసెంబ్లీ స్థానాలకు 91 మంది అభ్యర్థులు

అమలాపురం టౌన్, ఏప్రిల్ 29: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలను కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ప్రకటించారు. అమలాపురం లోక్‌సభ స్థానంతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 151 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 120 మంది అభ్యర్థులు మిగిలారు. 14 మంది నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో పోటీలో 106 మంది మిగిలారు. అమలాపురం లోక్‌సభ స్థానానికి ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 15 మంది బరిలో నిలిచారు. రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకోగా 13 మంది, ముమ్మిడివరంలో ఇద్దరు ఉపసంహరించుకోగా 15 మంది, అమలాపురంలో ఐదుగురు ఉపసంహరించుకోగా 13 మంది, రాజోలులో ఒకరు ఉపసంహరించుకోగా 10 మంది, పి.గన్నవరంలో ఒకరు ఉపసంహరించుకోగా 14 మంది, కొత్తపేటలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 13 మంది మిగిలారు. మండపేటలో ఏ ఒక్కరూ నామినేషను ఉపసంహరించుకోకపోవడంతో 13 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు.

కాకినాడ జిల్లాలో..

కాకినాడ లోక్‌సభ స్థానానికి 15మంది

ఏడు అసెంబ్లీ స్థానాలకు 93మంది

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 29: కాకినాడ జిల్లాలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం 108మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సోమవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో 19మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి కాకినాడ జిల్లాలో 156 నామినేషన్లను దాఖలు చేయగా దీనిలో 29 నామినేషన్లను తిరస్కరించారు. తర్వాత జరిగిన ఎన్నికల క్రతువులో 19 నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 108మంది ఎన్నికల బరిలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ ప్రకటించారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గంలో 18 నామినేషన్లు అర్హత సాధించగా ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 15మంది పార్లమెంట్‌స్థానంలో ఎన్నికల బరిలో నిలిచారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలో 93మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. దీనిలో తుని అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 11మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో 15మంది బరిలో నిలిచారు. ఇక్కడ ఒక్కరూ కూడా నామినేషన్ ఉపసంహరించుకోలేదు. పిఠాపురం నియోజకవర్గంలో 22 నామినేషన్లు ఉండగా 9మంది ఉపసంహరించుకోగా 13మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు ఆర్వో ప్రకటించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 18 నామినేషన్లు ఉండగా ముగ్గురు ఉపసంహరించుకున్నారు. దీంతో ఇక్కడ 15మంది ఎన్నికల బరిలో ఉన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో 10మంది బరిలో నిలబడ్డారు. ఇక్కడ ఒక్కరూ కూడా నామినేషన్ ఉపసంహరించుకోలేదు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో 17 నామినేషన్లు ఉండగా ఇద్దరు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 15 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు ఆర్వో ప్రకటించారు. జగ్గంపేట నియోజకవర్గంలో 15 నామినేషన్లకు ఒక్కరు ఉపసంహరించుకున్నారు. దీంతో ఇక్కడ 14 మంది ఎన్నికల బరిలో నిలబడ్డారు.

అభ్యర్థుల్లో 'గుర్తు' భయం

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

అభ్యర్థుల్లో 'గుర్తు' భయం వెంటాడుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జనసేన పోటీలో లేనిచోట్ల ఫ్రీ సింబల్‌గా గాజుగ్లాసును కేటాయించారు. దీంతో కూటమి అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో దళిత బహుజన పార్టీ అభ్యర్థి మేకల కొండలబాబు, పెద్దాపురంలో స్వతంత్ర్య అభ్యర్థి దువ్వాడ కన్నయ్య, కాకినాడ సిటీలో తెలుగు జనతా పార్టీ అభ్యర్థి మునగాల సాయిగోపీ, జగ్గంపేటలో జనసేన రెబల్ ఇండిపెండెంట్ అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్రలకు గాజుగ్లాసు గుర్తులు ఎన్నికల అధికారులు కేటాయించారు. కాగా మొన్నటివరకు జగ్గంపేట జనసేన ఇన్‌చార్జిగా గాజుగ్లాస్ గుర్తుపై ప్రచారం నిర్వహించి టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాఠంశెట్టి సూర్యచంద్ర బరిలోకి దిగారు. నియోజకవర్గంలో పోటీపడుతున్న ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు గాజుగ్లాసు గుర్తు అడగ్గా రిటర్నింగ్ అధికారి డ్రా తీయడంతో గాజుగ్లాస్ గుర్తు సూర్యచంద్రకు వచ్చింది.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి జైశ్రీ సూర్యేంద్రనాథ్‌బాబుజీకి గ్లాస్ టంబ్లర్ గుర్తు కేటాయించారు. అమలాపురంలో లోక్‌తాంత్రిక్ జనతాదళ్ పార్టీ తరఫున జంగా రాజేంద్రకుమార్‌కు, ముమ్మిడివరంలో స్వతంత్ర అభ్యర్థి అంగాడి రేవతి, కొత్తపేటలో స్వతంత్ర అభ్యర్థి బొచ్చా శ్రీనివాసరావు, మండపేటలో స్వతంత్ర అభ్యర్థి మార్ని సత్యనారాయణలకు గాజుగ్లాసు గుర్తు కేటాయించారు.తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ(సెక్యులర్) తరఫున పోటీలో నిలిచిన కొయ్యా శేఖర్ బాబుకు, రాజమండ్రి లోక్‌సభకు రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మేడా శ్రీనివాస్‌కు, ఇదే పార్టీ తరఫున రాజమండ్రి సిటీనుంచి కూడా ఆయనే పోటీలో ఉండగా రెండోచోట్ల గాజుగ్లాస్ గుర్తును అధికారులు కేటాయించారు.

ఇంటర్వ్యూ

నా హయాంలోనే
పెద్దాపురం అభివృద్ధి



- జంట పట్టణాల అభివృద్ధే ధ్యేయం
- ప్రచారంలో దూసుకెళుతున్నాం
- కూటమితో ఆదినుంచీ ప్రోత్సాహం
- అన్నివర్గాల ఆదరాభిమానాలు మెండుగా ఉన్నాయి
- పెద్దాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప

ప్ర. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోంది?

జ. కూటమి ఏర్పడ్డాక పెద్దాపురం నియోజకవర్గవ్యాప్తంగా ప్రచారం ముమ్మరం చేశాం. టీడీపీ, జనసేన, బీజేపీలతో కలిసి ఊపు తీసుకొచ్చాము.

ప్ర. ఏ వర్గాల ప్రజలు ఎలా స్పందిస్తున్నారు?

జ. 2014-19 కాలంలో మొదటిసారి గెలుపొందడంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగానూ, హోంమంత్రిగానూ పదవులు నిర్వహించడంతో నియోజకవర్గాన్ని వెయ్యి కోట్లకు పైబడి నిధులతో అభివృద్ధి చేశా. దీంతో అన్నివర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందాను. 2019-24 మధ్యకాలంలో నేను గెలిచినా అధికారంలో వైసీపీ ప్రభుత్వం ఉండడంతో అభివృద్ధి లేని పెద్దాపురాన్ని ప్రజలు చూశారు. సామర్లకోట, పెద్దాపురంలను జంట నగరాలుగా అభివృద్ధి చేయడమే నా ధ్యేయం.

ప్ర. మీకున్న గెలుపు అవకాశాలేంటీ, ఎందుకంత ధీమా?

జ. గతంలో నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాను. తిరిగి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మరింత అభివృద్ధిని సాధించగలనన్న నమ్మకం ప్రజలు నాపై ఉంచారు. అదే నా గెలుపునకు ధీమా.

ప్ర. ఇక్కడి మెజారిటీ వర్గాల కోసం మీరేమి చేయబోతున్నారు?

జ. ప్రధానంగా సురక్షితమైన తాగునీరు రెండు పూటలా ప్రజలకు అందించేందుకు కృషి. వ్యక్తిగత పథకాల ద్వారా లబ్ధి, రేషన్ కార్డులు, అర్హత ఉన్నవారందరికీ పింఛన్లు మంజూరు వంటి అంశాలతోపాటు రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు ఐదేళ్లగా ఉన్న అడ్డంకులను పూర్తిగా తొలగిస్తాం.

ప్ర. వైసీపీ హయాంలో జరిగిన అన్యాయమేంటీ?

జ. వైసీపీ ప్రభుత్వంలో ఇన్‌చార్జిల పేరిట సూపర్ ఎమ్మెల్యే దొడ్డిదారిన పదవి నిర్వహించి ఏమాత్రం అభివృద్ధి చేయకుండా కేవలం తన పదవిని కాపాడుకోవడానికే పరిమితమయ్యాడు. అన్ని వర్గాల ప్రజలూ ఎటువంటి లబ్ధి పొందలేకపోవడమేగాక సమాజంలో పలు అసౌకర్యాలతో సతమతమయ్యారు.

ప్ర. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఏం చేయబోతున్నారు?

జ. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని అభివృద్ధి ప్రణాళికలు ఉన్నాయి. వాటిని పూర్తిగా పరిష్కరించేవిధంగా దృష్టి కేంద్రీకరించడమే గాక గత ఐదేళ్లగా నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి కొనసాగించేందుకు మా ప్రభుత్వంలో కృషి చేస్తాను. ఇందుకు గాను పదేళ్ల నుంచీ ఇక్కడే ఇల్లు నిర్మించుకుని ఎమ్మెల్యేగా పెద్దాపురం నియోజకవర్గంలోనే మకాం ఉన్నాను. అన్ని ప్రాంతాల అభివృద్ధిపై నిర్వహించిన అధ్యయనానికి ఒక రూపు తీసుకొస్తాను.

ప్ర. గెలిస్తే నియోజకవర్గంలో ఏ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తారు?

జ. భౌగోళికంగా పెద్దాపురం నియోజకవర్గంలో అన్ని వనరులు, సంపదలు ఉన్నాయి. వాటి ద్వారా ఏఏ పరిశ్రమలు నెలకొల్పవచ్చు. తద్వారా యువతకు ఎటువంటి ఉపాధి లభిస్తుంది అనే అంశాలతోపాటు యువత మరింత స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకుంటూ పది మందికి లబ్ధి చేకూరే దిశలో ధీటైన శిక్షణలు ప్రభుత్వపరంగా ఇచ్చేందుకు కృషిచేస్తా. దీంతో యువత యువ పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు దోహదపడుతుంది.

ప్ర. కూటమి పార్టీల సహకారం ఎలా ఉంది?

జ. 45రోజులుగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంతో గ్రామాల్లో అన్నివర్గాలనూ కలుస్తూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళుతున్నాం.

ప్ర. మీ పార్టీ ఎన్నికల హామీపై జనస్పందన ఏంటీ?

జ. టీడీపీ, జనసేన, బీజేపీలతో కూటమి పార్టీలు ఐక్యంగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలతో ప్రచారంలో ముందుకెళుతున్నాం. చంద్రబాబు, పవన్ మార్గదర్శకాలతోనూ, మోదీ సహకారంతో ప్రజలకు మెరుగైనపాలన అందిస్తాం.

గుర్తుల కేటాయింపులో వివాదం

- గాజుగ్లాసు పోలిన పెన్‌స్టాండు గుర్తు కేటాయింపునకు ప్రయత్నం
- వత్తాసు పలికిన వైసీపీ నేతలు
- అభ్యంతరం తెలిపిన జనసేన నేతలు నాగబాబు, అజయ్‌కుమార్
- చివరకు మరో గుర్తు కేటాయింపు

పిఠాపురం, ఏప్రిల్ 29: జనసేన గుర్తు గాజుగ్లాసును పోలిన పెన్‌స్టాండు గుర్తును మరో పార్టీ అభ్యర్థికి కేటాయించేందుకు ఎన్నికల అధికారులు చేసిన ప్రయత్నం వివాదాస్పదంగా మారింది. నామినేషన్ పత్రాల్లో పేర్కొన్న గుర్తులు కాకుండా మరో గుర్తు కేటాయించాలంటూ సదరు అభ్యర్థి చేసిన దరఖాస్తును పరిగణలోకి తీసుకునేందుకు అధికారులు ప్రయత్నించడం నిబంధనలకు విరుద్ధమని, ఇది పలు అనుమానాలకు తావిస్తున్నదని జనసేన నేతలు ఆరోపించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. కాగా సదరు అభ్యర్థికి వైసీపీ నేతలు మద్దతుగా నిలవడం గమనార్హం. చివరకు ఆ అభ్యర్థికి మరో గుర్తు కేటాయించడంతో నాలుగు గంటల పాటు కొనసాగిన వివాదం సద్దుమణిగింది. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఇక్కడ నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలపై తీవ్ర ఆసక్తి నెలకొంది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఉన్న 22 మంది అభ్యర్థులకు గానూ 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను సోమవారం ఉపసంహరించుకున్నారు. ఈ ప్రక్రియ అనంతరం గుర్తుల కేటాయింపు ప్రారంభమయింది. గుర్తులు కేటాయిస్తున్న క్రమంలో తెలుగు జనతా పార్టీ తరపున నామినేషన్ వేసిన పెద్దింశెట్టి వెంకటేశ్వరరావుకు గాజు గ్లాసు గుర్తును పోలిన పెన్‌స్టాండు గుర్తు కేటాయించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దీనిపై జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు. జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయకుమార్ అభ్యంతరం తెలిపారు. అతను నామినేషన్ అఫిడవిట్‌తో పాటు బ్యాట్, టార్చ్‌లైటు, మైక్ గుర్తులు అడిగారని, అందులో పెన్‌స్టాండు లేనప్పుడు ఇప్పుడు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనిపై ఆర్వో రామసుందరరెడ్డి స్పందిస్తూ నామినేషన్ దాఖలు సమయంలో పొరపాటున ఆ గుర్తు అడగలేదని, దానిని కేటాయించాలంటూ లెటర్ ఇచ్చారని తెలిపారు. అలా ఇచ్చేందుకు నిబంధనలు అంగీకరిస్తాయా అని నాగబాబు ప్రశ్నించారు. పొరపాటు జరిగిందని లేఖ ఇస్తే మొత్తం నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని తెలిపారు. ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, తాము ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమయంలో నిబంధనల ప్రకారమే తాము దరఖాస్తు ఇచ్చామని పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. అతనికి మద్దతుగా వైసీపీ నేతలు నిలిచారు. దీనితో రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారులు ఎన్నికల గుర్తుల కేటాయింపు నిబంధనలను పరిశీలించారు. నామినేషన్‌తో పాటు కోరిన గుర్తుల్లోనే కేటాయించాలని నిబంధనలో ఉన్నందున పెద్దింశెట్టి వెంకటేశ్వరరావుకు మైకు గుర్తు కేటాయిస్తున్నట్లు ఆర్వో తెలపడంతో వివాదం సమసింది. సుమారు నాలుగు గంటల పాటు ఈ విషయంపై పిఠాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గాజుగ్లాసు గుర్తుతో పోలిన పెన్‌స్టాండు గుర్తును కేటాయించడం ద్వారా పవన్‌కు పడే ఓట్లను చీల్చాలనే కుట్ర జరిగిందనే అనుమానం తమకు ఉందని నాగబాబు, అజయకుమార్ తెలిపారు. తాము గట్టిగా ప్రశ్నించడంతో ఆర్వో నిబంధనలు పరిశీలించి మరో గుర్తును కేటాయించారని చెప్పారు. ఇది తమ విజయంగా భావిస్తున్నామని వేములపాటి అజయకుమార్ తెలిపారు. వైసీపీ కుట్రలను తాము గమనించి తిప్పికొట్టామని చెప్పారు.

పవన్ రోడ్‌షో వాయిదా

చిత్రాడ, గొల్లప్రోలు పట్టణాల్లో మంగళవారం జరగాల్సిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రోడ్‌షో వాయిదా పడినట్లు జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉండవిల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో మంగళవారం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో పవన్ పాల్గొంటారని చెప్పారు.

వేగం.. ప్రాణాలు తీసింది



జతిన్ నవీన్ నెల్లి నవీన్‌కుమార్ వల్లూరి అజయ్

- పుట్టినరోజు వేడుకలకు వెళ్లి వస్తూ..
- భట్నవిల్లిలో లారీని ఢీకొన్న ఆటో
- అక్కడికక్కడే నలుగురు యువకులు మృతి
- మరో నలుగురికి తీవ్ర గాయాలు





ఆటో, లారీ

అమలాపురం రూరల్, ఏప్రిల్ 29: ఆ ఎనిమిది మందీ ప్రాణ స్నేహితులు. వారిలో నలుగురు మైనర్లే. ఒకరికి మాత్రమే వివాహమైంది. ఒకరిది తెల్లవారితే పుట్టినరోజు. ముందుగానే వేడుకలు జరుపుకోవాలని వారంతా ఒకే ఆటోలో యానాం వెళ్లారు. అక్కడే మద్యం సేవించి అర్ధరాత్రి దాటిన తర్వాత తిరిగి వస్తుండగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ భట్నవిల్లి శ్రీవనువులమ్మ ఆలయ సమీపంలో ఎదురుగా వస్తున్న చేపల లోడు లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన జరిగిన కొద్దిసేపటికే అటుగా వస్తున్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తన అనుచరులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులతో కలిసి గాయపడ్డ వారిని హుటాహుటిన అంబులెన్సులో అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

మద్యం మత్తు.. మితిమీరిన వేగం..

మితిమీరిన వేగంతో పాటు మద్యం మత్తు ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమైంది. అమలాపురం తాలూకా సీఐ పి.వీరబాబు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మామిడికుదురు మండలం నగరం గ్రామ శివారు కోటమెరకకు చెందిన కొల్లాబత్తుల జతిన్ అలియాస్ హ్యాపీ (26) తన మిత్ర బృందంతో కలిసి ఆటోలో ఆదివారం యానాం వెళ్లాడు. సోమవారం జతిన్ పుట్టినరోజు కావడంతో ముందుగానే జగ్గన్నపేట సెంటర్‌కు వెళ్లి కొత్త దుస్తులు కొనుగోలు చేసి ఇంట్లో పెట్టాడు. భార్య, కుటుంబ సభ్యులకు బయటకు వెళుతున్నానని చెప్పి వచ్చాడు. తన మిగిలిన ఏడుగురు మిత్రులతో కలిసి ఆటోలో ఒకరోజు ముందుగానే పుట్టినరోజు చేసుకునేందుకు యానాం వెళ్లారు. అక్కడ మద్యం సేవించి ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆటోలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. జాతీయ రహదారిపై భట్నవిల్లి వనువులమ్మ గుడి సెంటర్‌కు వచ్చేసరికి ఎదురుగా చేపల లోడుతో కాకినాడ వైపు వెళ్తున్న లారీని వేగంగా వచ్చి ఢీకొట్టారు. ఆటో డ్రైవింగ్ చేస్తున్న కొల్లాబత్తుల జతిన్ అలియాస్ హ్యాపీ (26), మానేపల్లికి చెందిన వల్లూరి అజయ్ (22), నగరం గ్రామానికి చెందిన సాపే నవీన్ (19), పాశర్లపూడి నెల్లివారి మెరకకు చెందిన నెల్లి నవీన్‌కుమార్ (22) అక్కడికక్కడే మృతిచెందారు. నగరం గ్రామానికి చెందిన మాదాసు ప్రశాంత్‌కుమార్ (16), పెదపట్నంలంక గ్రామానికి చెందిన జాలెం శ్రీనివాసరెడ్డి (17), పాశర్లపూడికి చెందిన మల్లవరపు వినయ్‌బాబు (17), మర్లపూడి లోకేష్ (17) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అమలాపురం తాలూకా సీఐ పి.వీరబాబు, తాలూకా ఎస్ఐ వై.శేఖర్‌బాబు, అల్లవరం ఎస్ఐ జి.హరీష్ సిబ్బందితో కలిసి సంఘటనాస్థలానికి చేరుకున్నారు. అప్పటికే తన సిబ్బందితో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని హుటాహుటిన అంబులెన్సులో అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో మాదాసి ప్రశాంత్‌కుమార్‌కు అత్యవసరంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. ప్రశాంత్‌కుమార్‌తో పాటు జాలెం శ్రీనివాసరెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. జతిన్ ఎలక్ట్రీషియన్ పనులతో పాటు మ్యారేజ్ ఈవెంట్లు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఆరేళ్ల క్రితం ఆశాదేవితో వివాహమైంది. వీరికి ఐదేళ్ల కుమార్తె ఆత్య, ఏడు నెలల కుమారుడు ఉన్నారు.



జతిన్ మృతదేహం



నవీన్ మృతదేహం నవీన్‌కుమార్ మృతదేహం



అజయ్ మృతదేహం

పిల్లల భవిష్యత్తు కోసం తల్లులు గల్ఫ్‌కు..

పేద కుటుంబాలకు శోకం

ప్రమాదంలో మృతి చెందిన నలుగురూ నిరుపేద కుటుంబాలకు చెందినవారే. పిల్లలకు ఆర్థిక భరోసాతో కూడిన మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయా కుటుంబాల్లోని తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లారు. స్థానికంగా పిల్లలను అమ్మమ్మలు సాకుతున్నారు. ఈ ప్రమాద ఘటన ఎక్కడో దూరంగా ఉన్న తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చింది. నగరం కోటమెరకకు చెందిన సాపే నవీన్ డిగ్రీ చదువుతున్నాడు. తండ్రి శ్రీనివాస్ కూలి పనులు చేస్తుండగా తల్లి రత్నకుమారి ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లింది. వారికి నవీన్ ఒక్కగానొక్క బిడ్డ. అమ్మమ్మ బత్తుల మేరికుమారి నవీన్‌ను సాకుతోంది. ఇక పాశర్లపూడి నెల్లివారి మెరకకు చెందిన నెల్లి నవీన్‌కుమార్ ఇటీవల కొత్త ఆటో కొనుక్కున్నాడు. తండ్రి ఏడుకొండలు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుండగా తల్లి మంగాదేవి పదేళ్లగా కుటుంబ పోషణ కోసం మస్కట్‌లో ఉంటోంది. నవీన్‌కుమార్‌కు ఒక సోదరుడు ఉన్నాడు. రోడ్డు ప్రమాదంలో బిడ్డ చనిపోయాడని తెలియడంతో ఏడుకొండలు రోదిస్తున్న తీరు అందరినీ కలచివేసింది. మానేపల్లి శివారు ఎల్ఐసీ కాలనీకి చెందిన వల్లూరి అజయ్ ఇంటర్మీడియట్ చదివాడు. తల్లిదండ్రులు శ్రీనివాసరావు, కుమారి గల్ఫ్ దేశాల్లో ఉన్నారు. గత నెలలో తల్లి కుమారి ఇంటికి వచ్చి మళ్లీ ఉపాధి కోసం వెళ్లిపోయింది. అజయ్ పెద్ద కుమారుడు.

నేడు 18 మండలాల్లో వడగాల్పులు

కలెక్టరేట్ (కాకినాడ), ఏప్రిల్ 29: రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల ప్రకారం కాకినాడ జిల్లాలో 18 మండలాల్లో మంగళవారం వడగాల్పులు వీచే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జె.నివాస్ వెల్లడించారు. ఈమేరకు ఒక ప్రకటన వెలువరించారు. గండేపల్లి, గొల్లప్రోలు, జగ్గంపేట, కాకినాడ రూరల్, కరప, కిర్లంపూడి, కోటనందూరు, ఉప్పాడ, కొత్తపల్లి, పెదపూడి, పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, రౌతులపూడి, శంఖవరం, సామర్లకోట, తొండంగి, తుని, ఏలేశ్వరం మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని ఆయన సూచించారు.

చంద్రబాబును మళ్లీ అధికారంలోకి రప్పిద్దాం

కాకినాడ సిటీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు

కాకినాడ సిటీ, ఏప్రిల్ 29: వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై దాడులు పెరిగిపోయాయని, ఆంధ్ర రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మహిళల ఉన్నతి, ఔన్నత్యం కోసం చంద్రబాబును మళ్లీ అధికారంలోకి రప్పిద్దామని ప్రతి మహిళ కోరుకుంటున్నారని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక డెయిరీఫారం నూకాలమ్మ మాన్యంలో సోమవారం 11,12 డివిజన్లకు సంబంధించి మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత ఆధ్వర్యంలో మహిళల ఉన్నతి, ఔన్నత్యం కోసం బాబును మళ్లీ అధికారంలోకి రప్పిద్దాం నినాదంతో మహిళా సభ నిర్వహించారు. దారపు సురేష్ పెద్ద సంఖ్యలో తన అనుచరులతో టీడీపీలో చేరారు. కొండబాబు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టేం దుకు, నేరాల నియం త్రణకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేస్తామని, నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కేదారిశెట్టి లక్ష్మీ నారాయణ, మాజీ మేయర్ సుంకర పావని తిరుమలకుమార్, మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత రమేష్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి అశోక్, డివిజన్ల నాయకులు కొల్లు కుమారి, పిల్లారిశెట్టి రాజ్యలక్ష్మి, లాలం నాగమణి, గౌసియా బేగం, మూగు చిన్ని, ముమ్మిడి విజయలక్ష్మి, కొపనాతి నాగకుమారి, పెద్దపాటి కుమారి, కాదూరి రామలక్ష్మి, పడాల రమాదేవి, ఆదిలక్ష్మి, కారంపూడి స్వాతి, దుంపా సూర్యకుమారి, కడలి వరలక్ష్మి, తిరిది ఎల్లయ మ్మ, తోగర రవణమ్మ, బుంగా సరస్వతి, బుర్ర అప్పలనరసమ్మ, సత్యవేణి పాల్గొన్నారు. పెద్దఎత్తున టీడీపీ-జనసేన-బీజేపీ శ్రేణులతో పరిసరాలు కిక్కిరిశాయి.



కొండబాబుపై పూలుజల్లుతూ స్వాగతం పలుకుతున్న ప్రజలు



టీడీపీలో చేరినవారికి కండువాలతో ఆహ్వానిస్తున్న కొండబాబు



39వ డివిజన్‌లో పర్యటిస్తున్న వనమాడి హేమంత్ కుమార్

వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు

నగరంలోని వివిధ డివిజన్ల నుంచి వైసీపీ శ్రేణులు భారీగా టీడీపీలో చేరారు. కొండబాబు నివాసం వద్ద సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పార్టీలో చేరికలు కొనసాగాయి. పార్టీలో చేరిన వారికి కొండబాబు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో నగరానికి నాయకుడు సోమిరెడ్డి రాము, లారీ వర్కర్స్ యూనియన్ మాజీ కార్యదర్శి చిలుకు గంగబాబు తమ అనుచరులతో చేరారు.

డివిజన్లలో ప్రచారం..

స్థానిక 10వ డివిజన్‌లో వనమాడి మోహన్‌వర్మ ఎన్నికల ప్రచారం చేశారు. 39వ డివిజన్‌లో వనమాడి హేమంత్‌కుమార్ పర్యటించి ఎన్నికల ప్రచారం సాగించారు. అదేవిధంగా 29వ డివిజన్‌లో వనమాడి శివప్రసాద్ ఇంటింటికి ఓట్లు అభ్యర్థించారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. 10వ డివిజన్‌లో టీడీపీ నాయకుడు చోడిపిల్లి సతీష్ ఇంటింటికి వెళ్లి బాబూ షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



29వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న వనమాడి శివప్రసాద్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత కీలకం

రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల పోలీస్ అధికారి దీపక్ మిశ్రా

కాకినాడ క్రైం, ఏప్రిల్ 29: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత కీలకమని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించి నిర్భయంగా వేసేలా చూడడం పోలీస్ శాఖ ప్రథమ బాధ్యతని రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల పోలీస్ అధికారి దీపక్ మిశ్రా అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఆయన కలెక్టర్ జె.నివాస్, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దీపక్ మిశ్రా మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌తో సమన్వయం చేసుకుని ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆయన సూచించారు. అడిషనల్ డిజిపి (లా అండ్ ఆర్డర్) డా. బాగ్చే మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం 16 ప్రత్యేక బృందాలు, 171 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తింపు, పర్యవేక్షణ కోసం 77 ఎన్నికల వాహన తనిఖీ ఎస్ఎస్‌టి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట అమలు, ఎఫ్ఎస్‌టి బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు సీజర్స్ ప్రక్రియలో రూ.19 కోట్లు వరకు సీజ్ చేశామన్నారు. జిల్లాలో 171 పోలింగ్ కేంద్రాల లోకేషన్స్‌లో 337 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. 200 నాన్ బెయిల్ బుల్ వారం ట్లు అమలుచేసామన్నారు. 10 వేల వరకు వ్యక్తులపై బైండ్ ఓవర్ సంబంధించిన కేసులు నమోదు చేశామన్నారు. సమావేశంలో ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్ కుమార్, కాకినాడ జిల్లా జనరల్ అబ్జర్వర్లు ఐఏఎస్ అధికారులైన గణేష్, రాజేష్ జోగ్‌పాల్, ఐపిఎస్ అధికారి సంజీవ్‌పాటిల్, అడిషనల్ ఎస్పీలు బాస్కర్‌రావ్, బి.సత్యనారాయణ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితరులున్నారు.



ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న దీపక్ మిశ్రా

బ్యాంకు ఖాతాల్లోకే పింఛన్లు : కలెక్టర్

కలెక్టరేట్ (కాకినాడ), ఏప్రిల్ 29: జిల్లాలో ప్రతి నెలా పంపిణీ చేస్తున్న సామాజిక భద్రత పింఛన్లను మే, జూన్ నెలల్లో డీబీటీ పద్ధతిలో నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తామని జిల్లా కలెక్టర్ జె.నివాస్ వెల్లడించారు. సోమవారం కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు లేనివారికి ఇంటి వద్దే సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తారని వెల్లడించారు. బ్యాంకు ఖాతాలు లేని దివ్యాంగులు, వయో వృద్ధులు, నడకలేక వీల్ చైర్లకే పరిమితమైన వారికి సచివాలయ ఉద్యోగులు ఇంటి దగ్గరే పంపిణీ చేస్తారన్నారు. లబ్ధిదారులు పింఛన్ కోసం వార్డు, గ్రామ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా కారణం వల్ల ఎవరికైనా బ్యాంకు ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమకాకపోతే మే 3లోపు ఇంటి వద్దే పింఛన్ పంపిణీ చేస్తారన్నారు.

స్క్వాడ్ దాడులు ముమ్మరం

కాకినాడ జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ వంటి బృందాల దాడులు ముమ్మరంగా జరుగుతున్నాయనీ, ఇప్పటివరకు రూ.19.66కోట్ల విలువైన మద్యం, నగదు స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది మే 4,5,6న పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కాకినాడ జిల్లాలో పనిచేస్తూ వేరే జిల్లాలో ఓటు ఉన్నవారు మే.7,8తేదీల్లో తమ ఓటును వేయాలన్నారు. జిల్లాలో 16,34,122 మంది ఓటర్లు ఉన్నారని, బీఎల్వోల ద్వారా ఓటర్ల స్లిప్పు పంపిణీ కార్యక్రమం ఆరంభమైందన్నారు. జిల్లాలో 85ఏళ్లు దాటిన వృద్ధులు 621 మందికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. మే 13న జరిగే పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ముగిసిన ర్యాండమైజేషన్ ప్రక్రియ

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ సోమవారం కాకినాడ కలెక్టరేట్ ఎన్ఐసీ సెంటర్‌లో నిర్వహించారు. కలెక్టర్ జె.నివాస్, ఎన్నికల పరిశీలకులు ఎస్.గణేష్, రాజేష్ జోగ్‌పాల్‌ల సమక్షంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పీవో, ఏపీవో, ఓపీవోలకు రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ట్రైనీ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి తిప్పేనాయక్, సీపీవో త్రినాథ్, ఎన్ఐసీ డైరెక్టర్ సుబ్బారావు, హౌసింగ్ పీడీ సత్యనారాయణ పాల్గొన్నారు.

దుష్ప్రచారానికి తెరలేపిన వైసీపీ

మానుకోకుంటే తీవ్ర పరిణామాలు : వర్మ ఫైర్



రోడ్‌షోలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, ఏప్రిల్ 29: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిఠాపురం నుంచి భారీ మెజార్టీతో గెలవబోతున్నారన్న విషయం తెలుసుకుని వైసీపీ పేటీఎం బ్యాచ్, బ్లూ మీడియా తనపై కుట్రలకు, దుష్ప్రచారానికి తెరలేపిందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దుష్ప్రచారాలు మానుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో కలిసి రోడ్‌షోలో పాల్గొన్న వర్మ వెల్దుర్తి, పి.దొంతమూరు గ్రామాల వద్ద ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తాను వైసీపీలోకి వెళ్తున్నానని సామాజికమాధ్యమాలు, బ్లూమీడియాలో సాగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఖండించారు. తాను తప్పు చేయని వాడినని, మాటపై నిలబడే వ్యక్తినని తెలిపారు. ఎన్నికల తర్వాత చంద్రబాబు, పవన్ సమక్షంలో జగన్ తమ పార్టీలో చేరిన ఆశ్చర్యపోనవసరం లేదని వాఖ్యానించారు. జగన్ నీవు ఎప్పుడు వస్తావో చెబితే మా పార్టీ కండువాతో రడీగా ఉంటానని వర్మ అన్నారు. మీ పందికొక్కులు ఇప్పటికే చాలా మంది టీడీపీ, జనసేన తలుపులు తడుతున్నారని, ఆ విషయం తెలుసుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో ఓటమి తప్పదని గ్రహించి ఇటువంటి తన మీదు ఇటువంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుకు ముఖ్యకారణం పవన్ అని, ఆయన పట్టుదల వల్లే పొత్తు కుదిరిందని చెప్పారు. జనసేన అధ్యక్షుడు అడిగారని మా అధినేత చంద్రబాబు చెప్పడంతో తన సీటును త్యాగం చేశానని.. అప్పుడు, ఇప్పుడు పవన్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాననే మాటకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. మాట ఇచ్చానంటే ప్రాణం పోయినా మాట తప్పనని తేల్చి చెప్పారు. పవన్‌ను రికార్డుస్థాయి మెజార్టీతో గెలిపిస్తానని నాలుగు నెలల కిందటే తాను చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. పవన్ సహకారంతో పురుషోత్తపట్టణం ఎత్తిపోతల పథకాన్ని తిరిగి పనిచేయించి రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు అందిస్తామని, ఏలేరు, సుద్దగడ్డ ఆధునీకరణ పూర్తి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లును గాజుగ్లాసు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

'పవన్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి'

కొత్తపల్లి, ఏప్రిల్ 29: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పిఠాపురం అభ్యర్థి పవన్‌కల్యాణ్‌ను భారీ మెజార్టీతో నెగ్గించుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. కొండెవరంలో సోమవారం కూటమి సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను వర్మ పంపిణీ చేశారు. వర్మ మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థి గీత, జగన్ మందు,డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసి పవన్‌ఓపే ఓడించాలని కుట్రపన్నారని ఆరోపించారు. ప్రత్యర్థి పార్టీ ఇచ్చిన డబ్బులను తీసుకుని పవన్ గుర్తు గాజు గ్లాసుకు ఓట్లేసి అఖండ విజయం చేకూర్చాలని వర్మ కోరారు. పిఠాపురంలో జరిగిన పవన్ రోడ్‌షోకు కొత్తపల్లి మండలం నుంచి టీడీపీ- జనసేన-బీజేపీ కార్యకర్తలు ఎండను సైతం లెక్కచేయకుండా బైక్ ర్యాలీతో తరలివెళ్లారు.

'సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి'

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 29: ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆసీఫ్ ఆదేశించారు. సోమవారం ఆయన నగరపాలక సంస్థ కార్యాలయంలో సిటీ ఎన్నికల నిర్వాహణ కార్యాలయాన్ని సందర్శించి ఆర్వో జె.వెంకటరావును కలిశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులు చేసే ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా రికార్డు చేయాలని ఆదేశించారు. ఎన్నికల పరిశీలకులు ఎస్.గణేష్ సోమవారం జెఎన్‌టియుకె ఆవరణలోని సివిల్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ చేపట్టిన ఏర్పాట్లను, భద్రత చర్యలను పరిశీలించారు. అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, ఏఆర్వో చల్లన్నదొర, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్ ఉన్నారు.

కాకినాడ
• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం • తుని ● ప్రత్తిపాడు ● జగ్గంపేట

చైత్రమాసోత్సవాలు ప్రారంభం

అన్నవరం, ఏప్రిల్ 29: రత్నగిరి క్షేత్రరక్షకిగా తొలిపావంచా వద్ద కొలువైయున్న కనకదుర్గ ఆలయంలో చైత్రమాసోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం, కలశస్థాపన, మంటపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మే 8వరకు ఉత్సవాలు జరగనున్నాయి. నిత్యం సాయంత్రం కుంకుమార్చనలు వైదికబృందం చేపట్టనున్నారు. కార్యక్రమంలో పీఆర్వో కృష్ణారావు, కనకదుర్గ ఆలయ అర్చకులు కంచిభట్ల సాయిరాం పాల్గొన్నారు.

24 మంది వలంటీర్ల రాజీనామా

కరప, ఏప్రిల్ 29: మండలవ్యాప్తంగా 2రోజులుగా 24మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారని, వారి నుంచి రాజీనామా పత్రాలు స్వీకరించినట్లు ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు.

వైసీపీ పాలనలో మోసపోయిన అన్ని వర్గాలు

» గోకవరంలో డిగ్రీ కళాశాల తీసుకొస్తాం » జగ్గంపేట టీడీపీ కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, ఏప్రిల్ 29: వైసీపీ పాలనలో అన్ని వర్గాలు తీవ్రంగా మోసపోయాయని జగ్గంపేట టీడీపీ కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ తెలిపారు. సోమవారం సాయంత్రం గోకవరం గ్రామంలో నెహ్రూ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. అశేష జనవాహిని మధ్య మహిళలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గోకవరం మండలంలోని విద్యార్థులు చదువు నిమిత్తమై దూరప్రాంతాలకు వెళ్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గోకవరం ప్రజలకు డిగ్రీ కళాశాల అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థులకు అందక తీవ్రంగా నష్టపోయారని నెహ్రూ తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. గోకవరంలో మాజీ సర్పంచ్ దాసరి బుల్లి కృష్ణ తన అనుచరులతో వైసీపీని వీడి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీలోకి చేరారు. టీడీపీ కూటమిని గెలిపించడానికి పార్టీలో చేరుతున్న వారందరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తానని నెహ్రూ పేర్కొన్నారు.

నూతన ఓటర్లతో ముఖాముఖి

గండేపల్లి, ఏప్రిల్ 29: జగ్గంపేట మండల నూతన ఓటర్లతో జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ నీలాద్రిపేటలోని పరిణయ ఫంక్షన్ హాల్‌లో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఐటీడీపీ అధికారి ప్రతినిధి ఉండవల్లి అనూష ముఖ్యఅతిథిగా హాజరై నూతన ఓటర్లకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. 40 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్న జ్యోతుల నెహ్రూను సైకిల్ గుర్తుపై, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌ను గాజుగ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. నెహ్రూ మాట్లాడుతూ తనను గెలిపిస్తే నియోజకవర్గానికి శాశ్వత పనులు చేసి చిరస్థాయిగా నిలిచిపోతానన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య, ముంద్రు ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, వెలిశెట్టి శ్రీను, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్,పోలినాటి ధర్మానంద్‌కుమారి,గెద్దాడ సత్యవేణి ఉన్నారు.



రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న జ్యోతుల నెహ్రూ

కూటమి గెలిస్తే రాష్ట్రాభివృద్ధి

కూటమి గెలిస్తే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని జ్యోతుల నెహ్రూ కోడలు లక్ష్మీదేవి అన్నారు. మండలంలో మురారి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు సుంకవిల్లి రాజు, యువనాయకులు జాస్తి వసంత్, గద్దే అబ్బన్న పాల్గొన్నారు.







గండేపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ, గండేపల్లి: మురారిలో ప్రచారం చేస్తున్న లక్ష్మీదేవి, జగ్గంపేట: టీడీపీలో చేరినవారిని ఆహ్వానిస్తున్న నెహ్రూ

దోచేయడం, దాచేయడం జగన్ ధ్యేయం

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు

పిఠాపురం, ఏప్రిల్ 29: శివశివానీ స్కూలులో పేపర్ లీకేజీ వ్యవహారం, సింహాద్రిపురం పోలీసుస్టేషన్‌లో ఎస్ఐపై దౌర్జన్యం తదితర సంఘటనలు జగన్‌కు సెట్‌ప్రాక్టీస్‌లా ఉపయోగపడ్డాయని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం రాత్రి వీడియో విడుదల చేశారు. మన ఖర్మ ఏమిటంటే ఆదే పోలీసుస్టేషన్ కొత్త భవనాన్ని సీఎంగా ప్రారంభించడమన్నారు. సీఎంగా వైఎస్ రాజశేఖరరెడ్డి పనిచేసిన 2004-09కాలంలో దోచేయడం, దాచేయడం ధ్యేయంగా జగన్ వ్యవహరించారని, వ్యాపారవేత్తలను బెదిరించి క్విడ్‌ప్రోలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీ విచారణలో వెల్లడయిందని తెలిపారు. 11సీబీఐ కేసులు, తొమ్మిది ఈడీ కేసులు ఉండటం, బాబాయి హత్యకేసులో నిందితులను కాపాడుతున్న వ్యక్తికి సీఎంగా ఉండే అర్హత ఉందా అని ప్రశ్నించారు. అరెస్టులు, 3వేలకు పైగా వాయిదాలు కోరడం ఆయనకు నామోషీ కాకపోవచ్చు కాని ఇతర రాష్ట్రాల్లో మనం చులకనే కదా అని ప్రశ్నించారు. స్వార్థం, మోసం, నేరం, అరాచకం, దౌర్జన్యం ఇలాంటి మాటలకు మనిషిరూపం ఇస్తే అతి జగన్ అని... నిస్వార్థం, సచ్ఛీలత, మానవత్వం, సేవాగుణం, సామాజిక దృక్పథం ఇలాంటి మాటలకు ప్రతి రూపంగా పవన్ అని వ్యాఖ్యానించారు. జగన్ దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయం వచ్చిందని, ఓటుతో బుద్ధిచెప్పాలన్నారు.



నాగబాబును కలిసిన బిషప్ కౌన్సిల్ సభ్యులు

నాగబాబును కలిసిన బిషప్ కౌన్సిల్ సభ్యులు

నాగబాబును ఆల్ ఇండియా ఇండిపెండెంట్ బిషప్స్ కౌన్సిల్ సభ్యులు నాగబాబును సోమవారం కలిశారు. మంగళగిరి, రాజానగరంల్లో తాము కలవగా తాము క్రైస్తవులకు అండగా ఉంటామని పవన్‌కల్యాణ్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ అందుకు కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చామని తెలిపారు. క్రైస్తవులు ఒక పార్టీకే ఓటు వేస్తారనే అపోహ కలిగించడం తగదని కౌన్సిల్ సభ్యులు చెప్పారు. తమ మద్దతు కూటమికే ఉంటుందని తెలిపారు. నాగబాబును కలిసిన వారిలో కౌన్సిల్ అధ్యక్షుడు కడప నాగేశ్వరరావు, పరిశుద్ధ బాబు, అడపా ప్రసాద్, ముంగి యెహోషువా తదితరులు ఉన్నారు.

గిరిజన గ్రామాల్లో జనసేన ప్రచారం

రౌతులపూడి, ఏప్రిల్ 29: మండలంలో గిరిజన గ్రామాలైన చాకిరేవుపాలెం, అంపాడ, జల్దాం, డి.పైడిపాల గ్రామాల్లో జనసేన పార్టీ రౌతులపూడి ఇన్‌చార్జ్ కరణం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన కూటమి కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ‌శ్రీనివాస్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నిర్జానాగు, పి.సతీష్, షేక్ సలీం, గంగాధర్, వినోద్, ప్రసాద్, పి.నాగు, ఎస్.దుర్గా పాల్గొన్నారు.

హోరెత్తుతున్న సత్యప్రభ ఎన్నికల ప్రచారం





ప్రత్తిపాడులో ఎన్నికల ప్రచారంలో వరుపుల సత్యప్రభ, ప్రచారం నిర్వహిస్తున్న సత్యప్రభ కుమార్తె సత్యమాధురి

ప్రత్తిపాడు, ఏప్రిల్ 29: నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజా ఎన్నికల ప్రచారం హోరెత్తుతుంది. ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి, ఏలేశ్వరం మండలాల్లో సత్యప్రభ తనయుడు సాయి తర్షిత్, కుమార్తె సత్యమాధురి వేర్వేరుగా ఎన్నికల ప్రచారం ఉధృతంగా నిర్వహిస్తున్నారు. సత్యప్రభకు మద్దతుగా జనసేన ఇన్‌చార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటికి తరలి వెళ్లి తన భర్త దివంగత టీడీపీ నేత వరుపుల రాజా నియోజకవర్గంలో అందించిన సేవలు, సామాజిక సేవా కార్యక్రమాలు సత్యప్రభ గుర్తు చేస్తున్నారు. సత్యప్రభ తనయుడు సాయి తర్షిత్ తన తండ్రి ఆశయ సాధనకు తన తల్లి సత్యప్రభను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తూ ఆకట్టుకుంటున్నారు. సత్యప్రభ కుమార్తె సత్యమాధురి గ్రామాల్లో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు.

సానా సతీష్‌కు సత్యప్రభ అభినందన

ఉమ్మడి తూర్పుగోదావరి ఎలక్షన్ కో ఆర్డినేటర్‌గా నియమితులైన సానా సతీష్‌ను సోమవారం రాత్రి ప్రత్తిపాడు కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజా సన్మానించి అభినందించారు. ఉమ్మడి జిల్లాలో కూటమి అభ్యర్థుల ఘన విజయానికి సానా సతీష్ సేవలు ఎంతో అవసరమని కొనియాడారు.

వరుపుల తర్షిత్ ప్రచారం

రౌతులపూడి, ఏప్రిల్ 29: రౌతులపూడి గ్రామంలో టీడీపీ కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ తనయుడు వరుపుల సాయితర్షిత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన తల్లికి ఒక్క అవకాశం ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఇంటశెట్టి సూర్యభాస్కరరావు, ఆసుపత్రి మాజీ డైరెక్టర్ కైశర్ల సత్యనారాయణమూర్తి, యువ నాయకులు ఇంటశెట్టి అశోక్, యర్రా వరహాలు దొర పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో ప్రచారం

ఏలేశ్వరం, ఏప్రిల్ 29: టీడీపీ కూటమి ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సత్యప్రభకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని పట్టణంలో పలు వార్డుల్లో కౌన్సిలర్ అలమండ చలమయ్య ప్రజలను కోరారు. మండలంలోని సిరిపురంలో వరుపుల సత్యమాధురి ఇంటింటికీ తిరిగి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాండ్రంకి అప్పారావు, బూర్లు సత్తిబాబు, పలివెల నూకరాజు, వాగు రమేష్, చల్లా గణేష్, కాకాడ నాగేశ్వరరావు, గూడవిల్లి అర్జునరావు, బెల్లాని శ్రీను, వైబోగుల సుబ్బారావు తదితరులున్నారు.



రౌతులపూడిలో ప్రచారం చేస్తున్న వరుపుల సాయితర్షిత్

ఎన్నికల్లో టీడీపీ కూటమిదే విజయం

పెద్దాపురం అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప

దివిలి, గోరింట గ్రామాల్లో జోరుగా ప్రచారం





పెద్దాపురం: గోరింటలో ప్రచారంలో రాజప్ప,ప్రచారంలో రాజప్ప తనయుడు రంగనాగ్‌కు హారతి ఇస్తున్న దృశ్యం

పెద్దాపురం, ఏప్రిల్ 29: వైసీపీ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయని, త్వరలో జరిగే ఎన్నికల్లో విజయం సాధించేది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమే అని పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని గోరింట, దివిలి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. టీడీపీ కూటమితో రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆయనకు హారతులు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకోసం ఎప్పుడూ తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియచేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి తిరోగమనంలోకి వెళ్లిపోయిందన్నారు. మళ్లీ కూటమి అధికారం చేపట్టడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. వచ్చేది కూటమి ప్రభుత్వమే అని, వైసీపీకి ఓటమి ఖరా రయ్యిందన్న భయం పట్టుకుందన్నారు. ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు, తమ పిల్లల బాగు కోసం టీడీపీకి ఓటువేయాలని అన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, కూటమికి అండగా నిలవాలన్నారు. చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్, టీడీపీ నేతలు పచ్చిపాల సతీష్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు భరోసా కల్పించండి

ప్రజలకు అండగా మేమున్నామన్న భరోసా కల్పించాలని పెద్దాపురం టీడీపీ కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక సుధాకాలనీలో ఉన్న క్యాంపు కార్యాలయంలో పెద్దాపురం మండల స్థాయి బూత్ కమిటీలతో ఆయన సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికలు చాలా కీలకమైనవని, ఏవిధంగా ముందుకు సాగాలి, పనిచేయాలి అనే అంశాలపై ఆయన కార్యకర్తలతో చర్చించారు. ఎన్నికల సమయం ఇంక ఎంతో లేదని ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో మరింతగా ప్రచారం చేయాలని, ప్రజలకు తాము అందుబాటులో ఉంటామని తెలియచేయాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, పేదలను ఆదుకుంటామని వారికి భరోసా కల్పించాలన్నారు. సమన్వయంతో పనిచేస్తేనే విజయం సాధించగలుగుతామన్నారు. డోర్ టూ డోర్ ప్రచారంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. టీడీపీ నేతలు రాజాసూరిబాబు రాజు, కందుల విశ్వేశ్వరరావు, ఎలిశెట్టి నాని, సింగన అరవింద్, బొడ్డు వెంకన్న, మొయిళ్ల కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ గుత్తుల సూర్యావతీ శ్రీనివాస్ పాల్గొన్నారు.





పెద్దాపురంలో సమావేశానికి హాజరైన కార్యకర్తలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న చినరాజప్ప

సానా సతీష్‌బాబుతో చినరాజప్ప భేటీ

సామర్లకోట, ఏప్రిల్ 29: ఎన్నికల ప్రచారం ముందు కెళుతుంది. ప్రచార వ్యూహాల తీరుతెన్నులు మారిన కాలానుగుణంగా మార్పులుచేయడం ద్వారా తెలుగుదేశం పార్టీకి విజయావకాశాల పెంపొందించే అంశాలపై తెలుగుదేశం పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల కో-ఆర్డినేటర్ సానా సతీష్‌బాబుతో పెద్దాపురం కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. సామర్లకోట మండలం అచ్చంపేటలోని సానా సతీష్‌బాబు గృహంలో ఈ మేరకు వారిద్దరూ కలిసి పార్టీ ప్రచార వ్యూహాలపై సమీక్షించారు. కూటమి పార్టీల నాయకులు ప్రచారానికి విచ్చేయనున్నందున ప్రచార సభలు ఎక్కడెక్కడ నిర్వహించాలి, రోడ్‌షోలు ఎలా నిర్వహించాలి తదితర అంశాలపై సతీష్ బాబు, నిమ్మకాయల చినరాజప్పలు సమీక్షించారు.



సానా సతీష్‌బాబుతో మాట్లాడుతున్న రాజప్ప

జగన్‌ను గద్దె దించడమే పవన్ లక్ష్యం

కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీ



చినమామిడాడలో జనసేనలో చేరినవారితో పంతరం నానాజీ

కరప, ఏప్రిల్ 29: ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా జగన్‌ను గద్దె దించడమే జనసేన అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యమని కాకినాడ రూరల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ పేర్కొన్నారు. కరప మండలం కూరాడ గ్రామంలో సోమవారం జనసేన-టీడీపీ-బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ గాజు గ్లాసు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని, అభివృద్ధి అనేది మచ్చుకు లేకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారని, ఈ ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాభవం తప్పదని తెలిపారు.

జనసేనలో పలువురు చేరిక

కూరాడ శివారు చినమామిడాడకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాకినాడ రూరల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జి.బావారం గ్రామంలో పర్యటించి గ్రామదేవత మహాలక్ష్మితల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ కార్యకర్తలు జనసేనపార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో టీడీపీ నేత పెంకే శ్రీనివాసబాబా, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు బండారు మురళి, వెలుగుబంట్ల సూరిబాబు, బొగిరెడ్డి కొండబాబు, తలాటం సతీష్, పైడికొండల వీరబాబు పాల్గొన్నారు.

కాకినాడ పార్లమెంట్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా

కూటమి ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్

పిఠాపురం, ఏప్రిల్ 29: కాకినాడ లోక్‌సభ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని జనసేన-టీడీపీ- బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ తెలిపారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో కలిసి రోడ్‌షోలో పాల్గొన్న వర్మ వెల్దుర్తి, పి.దొంతమూరు గ్రామాల వద్ద ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తానని చెప్పారు. లోక్‌సభ నియోజకవర్గంలో సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని, వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. తనను ఎంపీగా, ఎమ్మెల్యేగా పవన్‌కల్యాణ్‌ను గెలిపించాలని కోరారు.



రోడ్‌షోలో పవన్‌తో పాటు ప్రజలకు నమస్కరిస్తున్న తంగెళ్ల

తంగెళ్లకు మద్దతుగా ప్రచారం

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 29: జనసేన కూటమి కాకినాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌కి మద్దతుగా పార్లమెంట్ ఎన్నికల కమిటీ సభ్యులు మల్లాడి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం సత్య దుర్గనగర్, శివకృష్ణకాలనీ, రాఘవేంద్రపురం, గట్టు మీద తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జనసేన అగ్నికుల క్షత్రియ యూత్‌ఫోర్స్ అధ్యక్షుడు మల్లాడి దుర్గాప్రసాద్, పదవ వార్డు ఇన్‌చార్జి ఎం.శివకుమార్, జనసేన నాయకులు సత్తిబాబు, వెంకటేష్, కె.నూకరాజు, టీడీపీ నాయకులు గరికిన పెద్దరాజు, అందే రామకృష్ణ, రమణ ఉన్నారు.



తంగెళ్లకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మెడికవర్‌లో అరుదైన శస్త్ర చికిత్స



ఆపరేషన్ అనంతరం వృద్ధుడితో మెడికవర్ వైద్యులు

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 29: కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్ వృద్ధుడికి అత్యంత సంక్లిష్టమైన అరుదైన తుంటి శస్త్ర చికిత్సను వైద్యులు విజయవంతంగా చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన 81 ఏళ్ల వృద్ధుడు ప్రమాదవశాత్తూ కాలుజారి పడిపోవడంతో ఎడమ తుంటికి తీవ్ర గాయమైంది. వృద్ధుడికి ఆరేళ్ల కిందట గుండె ఆపరేషన్ చేసి పేస్ మేకర్ అమర్చారు. గుండె వేగం 20 శాతం మాత్రమే కొట్టుకోవడం, షుగర్ తదితర అనారోగ్య రుగ్మతలు ఉండడంతో అతడిని కాకినాడ అచ్చంపేటలో ఉన్న మెడికవర్ హాస్పిటల్స్‌లో శస్త్రచికిత్స కోసం బంధువులు తీసుకువచ్చారు. పలు పరీక్షల అనంతరం వృద్ధుడికి అత్యంత సంక్లిష్టమైన రిస్క్‌తో కూడిన సర్జరీని మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ మాత శ్రీనివాస్, డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ కిషోర్‌బాబుల ఆధ్వర్యంలో విజయవంతంగా చేశారు. రోగి ఆరోగ్యంగా కోలుకున్నాడని, మెడికవర్ ఆసుపత్రిలో ఎటువంటి సంక్లిష్టమైన, ప్రాణాపాయ సర్జరీలు చేసే నిష్ణాతులైన వైద్యులు ఉన్నారని డాక్టర్ మాతా శ్రీనివాస్, డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ కిషోర్‌బాబులు తెలిపారు. ధైర్యంతో సర్జరీ చేసి పునర్జన్మను ప్రసాదించారని డాక్టర్లకు, యూనిట్ హెడ్ సిద్దారెడ్డికి రోగి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

గోదావరిలో వ్యక్తి గల్లంతు

కాట్రేనికోన, ఏప్రిల్ 29: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కుండలేశ్వరం వద్ద వృద్ధగౌతమి గోదావరి స్నానాల రేవులో సోమవారం ఉదయం కాకినాడ రామారావుపేటకు చెందిన రుత్తాల కృష్ణ(62) గల్లంతయ్యాడు. భార్య జానకి స్నానం చేసిన అనంతరం భర్త కృష్ణ స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. భార్య కేకలు వేయడంతో పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఈతగాళ్లతో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. కాకినాడలో ఆటోమొబైల్ షాపు నిర్వహిస్తున్న కృష్ణకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

'వాహనాల తనిఖీలు విస్తృతపరచాలి'

పెద్దాపురం, ఏప్రిల్ 29: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వాహనాల తనిఖీలను విస్తృతపరచాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు ఏ.ఆసిఫ్ అన్నారు. స్థానిక వడ్లమూరు రహదారిలో ఆయన ఎస్ఎస్టీ బృందాలు చేపడుతున్న తనిఖీలను పరిశీలించారు. చెక్‌పోస్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

కూటమితోనే నాయీబ్రాహ్మణులకు న్యాయం

రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు

తుని రూరల్, ఏప్రిల్ 29: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే నాయీబ్రాహ్మణ కుటుంబాలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు వైద్యం శాంతారావు తెలిపారు. నియోజకవర్గ నాయీబ్రాహ్మణ సంఘ నాయకుడు చెప్పళ్ళ శ్రీను అధ్యక్షతన లోవ కొత్తూరు గ్రామంలో జిల్లా నాయీబ్రాహ్మణ సాధికార సమితి మావేశం జరిగింది. ముఖ్య అతిథిగా తుని కూటమి అభ్యర్థి యనమల దివ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ రాష్ట్రస్థాయి నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణులకు తీవ్ర నష్టం జరిగిందని, కార్పొరేషన్ ద్వారా నాయీబ్రాహ్మణులకు ఎక్కడా రుణాలు మంజూరు చేయలేదని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రూ.300 కోట్ల రుణాలు ఇచ్చి ఆదుకున్నారని, ఆదరణ పథకం ద్వారా 90శాతం మందికి పనిముట్లు సరఫరా చేసి తమ జీవనోపాధికితోడ్పాటునిచ్చారన్నారు. జగన్ ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణులకు ఆదరణ కరువైందని, తమ కుటుంబాలను నానా ఇబ్బందులు పెట్టారని తెలిపారు. యనమల దివ్య మాట్లాడుతూ నాయీబ్రాహ్మణ కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, నాగ సత్యనారాయణ, రమణ, వీరబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



లోవకొత్తూరులో నాయీబ్రాహ్మణ సమావేశంలో మాట్లాడుతున్న సంఘ నాయకులు

'మాదిగల మద్దతు కూటమికే'

మాదిగల పూర్తి మద్దతు ఎన్డీయే కూటమి పార్టీలకేనని మాదిగల రాజకీయ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు ఆకుమర్తి చిన్న స్పష్టం చేశారు. తేటగుంట టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో అట్టడుగు వర్గాలు,దళిత కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. దళితులకు అండగా ఉంటానని మాట ఇచ్చిన జగన్ దళిత జాతిని రోడ్డున పడేసే దుస్థితికి తీసుకొచ్చారన్నారు. జగన్ ట్రాప్ నుంచి దళితులంతా బయటకు వచ్చామని, రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓట్ల వర్షం కురిపించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబుతో మాత్రమే ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుందని, కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలుపించుకుంటామన్నారు.

జగ్గంపేటకు ప్రజా చైతన్యయాత్ర రథం

జగ్గంపేట, ఏప్రిల్ 29: ప్రజా సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రగతి శీల మహిళా సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజా చైతన్య యాత్ర రథం సోమవారం జగ్గంపేటకు చేరుకుంది. అరుణోదయ కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచారు. ఏపీఆర్‌సీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్‌టుయు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, ప్రగతి శీల మహిళా సంఘం బి.గంగా పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో రేషన్ డీలర్

కాకినాడ రూరల్, ఏప్రిల్ 29: కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం రేషన్ షాపు నెంబర్-2 డీలర్ గీసాల శ్రీను కాకినాడ రూరల్ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి కురసాల కన్నబాబుకు మద్దతుగా గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. రేషన్ డీలర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదనే నిబంధనలు అమల్లో ఉన్నా బేఖాతరు చేసిన డీలర్ శ్రీనుపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, ఆర్వోకు ఫిర్యాదు చేయనున్నట్టు జనసేన పార్టీ నాయకులు తెలిపారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

తొండంగి, ఏప్రిల్ 29: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి తుని కూటమి అభ్యర్థి యనమల దివ్య అన్నారు. సోమవారం దానవాయిపేట, వాడ ముసలయ్యపేట గ్రామాల్లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొని టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఇప్పటికే రాష్ట్రంలో మార్పు ప్రారంభమైందని, ప్రజా సునామీలో వైసీపీ గల్లంతుకాక తప్పదన్నారు. కార్యక్రమంలో యనమల నాగేశ్వరరావు, యనమల రాజేష్, కొయ్యా శ్రీను, కోడ వెంకటరమణ,చొక్కా అప్పారావు, చొక్కా కాశీ, బుల్లబ్బాయి సాధనాల నూకరాజు, అరిగెల నర్సింహమూర్తి తదితరులున్నారు.

టీడీపీలో 20 కుటుంబాలు చేరిక

గండేపల్లి, ఏప్రిల్ 29: యల్లమిల్లిలో సోమవారం టీడీపీ నాయకుడు పెనుమర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి సుమారు 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ కండువాలు కప్పి ఆహ్వానించారు. జగ్గంపేట కూటమి అభ్యర్థి నెహ్రూను గెలుపునకు కృషిచేయాలన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ్, కుంచే రాజా, పాలకుర్తి ఆదినారాయణ, నాగు పాల్గొన్నారు.